వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
గురువారం 04, ఆగష్టు 2022 | 16 పేజీలు



## వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

2వ పేజీలో...

# రౌడీ దర్బార్



రంగంలోకి దిగుతున్న రౌడీ మూకలు
వణికిపోతున్న వర్ధన్నపేట వాసులు
తుపాకులు కూడా వాడినట్లు
పోలీసులకు ఫిర్యాదులు
పాపంలో పాలుపంచుకుంటున్న ఖాకీలు
సజీవ సాక్ష్యంగా నిలిచిన రైతులపై
థర్డ్ డిగ్రీ వ్యవహారం
అధిష్టానం దృష్టికి
ప్రజా ప్రతినిధి ఆగడాలు

రాజకీయ ముసుగులో యథేచ్ఛగా కబ్జాలు

హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో ప్రచారం కోసం వెళ్లి పాడు పనులతో పరువు పోగొట్టుకున్న ఓ నేత పేరు గుర్తొచ్చిందా? ల్యాండ్ పూలింగ్‌లో తమ భూములు ఇవ్వబోమని నిలదీసిన పాపానికి ముగ్గురు రైతులపై థర్డ్‌డిగ్రీ వరకూ పోలీసులను ఉసిగొలిపిన దిగ్రేట్ ప్రజా ప్రతినిధి పేరు మీకు యాది కొచ్చిందా? ఇలా ఎర్రగట్టు గుట్ట కబ్జాలు... ప్రయివేట్ వ్యక్తులకు చెందిన భూములను లాక్కోవడాలు వంటి వరుస ఘటనల వెనుక ఆ ప్రజాప్రతినిధి పేరే బలంగా వినిపిస్తోంది. పోలీసులు.. రెవెన్యూ అధికారుల వల్ల కాని పనులను రౌడీమూకల ద్వారా చక్కబెట్టుకుంటున్న సదరు నేత తీరు యావత్ వర్ధన్నపేట ప్రాంత ప్రజానీకం వణికిపోతోంది. ఇటీవల ఓ భూ వివాదంలో సదరు ప్రజాప్రతినిధి మనుషులు తుపాకులు కూడా వాడినట్లు పోలీసులకు సైతం ఫిర్యాదు అందటం సంచలనం సృష్టిస్తోంది. ఈ ప్రజాప్రతినిధి పాపాలు నానాటికీ పెరిగి పోతుండటాన్ని ఇప్పటికే పలువురు బాధితుల ద్వారా వివరాలు సేకరించిన అధిష్టానం అతనిని వదిలించుకునే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, వరంగల్

2లో..

# 7న తుది నిర్ణయం

కార్యకర్తల అభిప్రాయమే శిరోధార్యం
టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు
ఎర్రబెల్లి ప్రదీప్‌రావు



**కాశిబుగ్గ, ఆగష్టు 03, ప్రభాతవార్త**
కార్యకర్తల అభిప్రాయం మేరకు నడుచుకుంటానని, వారి నిర్ణయమే శిరోధార్యమని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. నియోజకవర్గంలో కార్యకర్తలందరితో చర్చించి ఈ నెల 7న తుది నిర్ణయం ప్రకటిస్తానని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వరంగల్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ప్రదీప్‌రావు మాట్లాడారు. తాను 9 సంవత్సరాల నుంచి టీఆర్ఎస్ పార్టీకి సేవచేస్తున్నానని కానీ పార్టీ తనకు



2లో..

# పదవులు రావాయే, గౌరవం లేదాయే



2వ పేజీలో...

- పక్క చూపులు చూస్తున్న గులాబీ నేతలు
- ఎమ్మెల్యేల ఒంటెద్దు పోకడలు ఓవైపు, బాస్ గుర్తించడం లేదని మరోవైపు

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**
తెలంగాణ మలిదశ ఉద్యమానికి నిలయమైన ఓరుగల్లు జిల్లాలో గులాబీ బాస్ సిఎం కేసీఆర్ వెంట నడిచిన తెలంగాణ ఉద్యమ నేతలు ఒక్కొక్కరు పక్క పార్టీల వైపు చూస్తున్నారు. కారు ఓవర్‌లోడై ఉద్యమ నేతలు ఒక్కొక్కరు పార్టీకి రాజీనామా చేయాలనే యోచనలో ఉండడంతో ఓరుగల్లు గులాబీల గుండెల్లో గుబులు మొదలైంది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఒంటెద్దు పోకడలు ఓవైపు, బాస్ గుర్తించడం లేదని మరోవైపు, ఆత్మగౌరవాన్ని చంపుకొని పార్టీని వీడలేక సతమతమవుతున్న ఓరుగల్లు గులాబీ ఉద్యమ నేతలు ఒక్కొక్కరు కారు దిగుతుండడం కేసీఆర్‌కు మింగుడుపడడం లేదు.

# అదుపుతప్పిన ఆంబులెన్స్

రోగి మృతి
మృతదేహంతో ఆస్పత్రిముందు కుటుంబ సభ్యుల ధర్నా

**రఘునాథపల్లి, ఆగస్టు3, ప్రభాతవార్త:**
ఆంబులెన్స్ అదుపుతప్పడంతో రోగి మృతిచెందిన సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్మెట మండలం ఆగపేటకు చెందిన ముప్పిడి యాదగిరి (65) ఆరోగ్యపరిస్థితి విషమంగా ఉండడంతో ఆయన కుటుంబ సభ్యులు అతడిని జనగామలోని ఎస్ఎస్‌కె



2వ పేజీలో...

(మొదటి పేజీ తరువాయి..)

వర్ధన్నపేట పరిసర ప్రాంతాల్లో ఓ ప్రజాప్రతినిధి నుండి ప్రజలకు రక్షణ లేకుండా పోతోంది. వ్యాపారాల నుండి రాజకీయ ఆరంగేట్రం చేసిన ఆ నేత అధికారాన్ని కూడా వ్యాపారంగా మార్చేయడంతో ఆ ప్రాంతంలో ఆగడాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. సదరు నేతకు ఎదురు తిరిగితే ట్రీట్‌మెంట్ ఎలా ఉంటుందో ఇటీవల ముగ్గురు రైతులపై జరిగిన థర్డ్ డిగ్రీ సాక్షిగా వెలుగుచూసిన విషయం తెలిసిందే. అమాయక రైతులను సదరు నేత ప్రోద్బలం మేరకు చావుదెబ్బలు కొట్టిన ఓ సి.ఐ. సస్పెన్షన్ వరకు వెళ్లి చివరకు బదిలీతో బయటపడ్డారు. తనకున్న అధికార బలంతో ఇప్పటికే రెవెన్యూ, కొందరు పోలీస్ అధికారులను తన చెప్పుచేతల్లో పెట్టుకొని చేయని అకృత్యాలు లేవంటే అతిశయోక్తి కాదు. ఎర్రగట్టుగుట్ట వెంచర్ సాక్షిగా సాగిన ప్రభుత్వ భూముల కబ్జా మాట ఎలా ఉన్నా అంతటితో ఆగకుండా ప్రైవేట్ వ్యక్తుల భూములపై కూడా కన్నేయడం స్థానిక రైతాంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. సదరు నేతకు జీహుజూర్ అనే కొందరు రెవెన్యూ అధికారులు ఇప్పటికే పలు పాపాల్లో పాలుపంచుకోగా నేడోరేపో వారు కూడా బలపశువులు అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలు ప్రైవేట్ భూముల తగాదాల్లో తలదూర్చిన ఈ నేత ఇద్దరిలో ఒకరికి కొమ్ముకాయడం బలవంతంగా ఆ భూములు లాక్కోవడం పరిపాటిగా మారింది.

# రౌడీ దర్బార్

పెద్దమనిషిగా భూ వివాదాలు పరిష్కరించటం రాజకీయ నాయకులకు సర్వ సాధారణమే అయినా అసలుకే ఎసరు పెట్టేలా రెవెన్యూ, అధికారుల సహకారంతో రికార్డులు కూడా మార్చేస్తున్న తీరు అక్కడ జరుగుతున్న ఆక్రమణలకు నిలువెత్తు నిదర్శనమవుతోంది. కోర్టు తీర్పులు ఉన్న భూముల రికార్డులను కూడా సదరు నేత ఒత్తిడితో రెవెన్యూ అధికారులు తారుమారు చేస్తున్న తీరు ఆందోళనకు గురిచేస్తోంది. ఇంతటితో ఆగకుండా పోలీసులు, రెవెన్యూ అధికారుల వల్ల కాని పనిని రౌడీలను రంగంలోకి దింపడం ద్వారా సెటిల్ చేయడం వర్ధన్నపేట ప్రాంతంలో సర్వసాధారణమైపోయింది. పర్వతగిరి మండలం ఉట్టితండాలో ఓ భూమి వివాదంలో సదరు నేతకు చెందిన ముఠాలు తుపాకులు కూడా వినియోగించినట్లు తెలుస్తుండటం సంచలనం సృష్టిస్తోంది. అయితే ఈ కేసును ఇటీవల రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సి.ఐ. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లకుండా ఇప్పటికే ఫిర్యాదును గోప్యంగానే ఉంచుతుండటం పోలీసుల అత్యుత్సాహన్ని బట్ట బయలు చేస్తోంది. ఈ భూ వివాదంలో సదరు బాధితుల ఫిర్యాదు మేరకు పోలీస్ కమిషనర్ జోక్యం చేసుకున్నా స్థానిక పోలీసులు మాత్రం సదరు ప్రజాప్రతినిధికే కొమ్ము కాస్తుండటం కట్టుతప్పుతున్న ఖాకీల తీరుకు నిదర్శనమవుతోంది. భూవివాదాలకు సంబంధించిన విషయాల్లో పక్క రాష్ట్రాలకు చెందిన ప్రైవేటు ముఠాలు ఆయుధాలతో స్థానికంగా సంచరి స్తుండగా వారి టీమ్ లీడర్ సదరు ప్రజాప్రతినిధిగా ఆరోపణలు ఉన్నాయి.

ఓ భూ వివాదంలో నర్సంపేట వద్ద ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసిన రౌడీ ముఠా ములుగు అడవుల్లోకి తీసుకెళ్లి తుపాకీ చూపిస్తూ చంపుతామని బెదిరించారని వచ్చిన ఫిర్యాదుపై ఇప్పటి వరకు ఎటువంటి దర్యాప్తు లేకుండా పోయింది. ఇటువంటి ఘటనలు.. ఎదురు తిరిగిన వారిపై థర్డ్ డిగ్రీలు... కొందరు రెవెన్యూ అధికారుల రికార్డులు తారుమారు వెరసి వర్ధన్నపేట ప్రాంతం సదరు ప్రజాప్రతినిధి సామ్రాజ్యంగా మారిపోయింది.

**... అధిష్టానం దృష్టికి...**

హుజూరాబాద్ ఎన్నికల సమయంలో ఓ మహిళతో చిల్లరగా వ్యవహరించి పార్టీ పరువు తీసిన సమయంలోనే సదరు ప్రజాప్రతినిధిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అధిష్టానం ఆ తర్వాత ఏనాడూ ఈయనను లెక్కలోకి తీసుకోలేదని తెలుస్తోంది. స్థానికంగా ప్రస్తుతం జరుగుతున్న ల్యాండ్ పూలింగ్ వ్యవహారంలో సదరు నేత నోట నిత్యం కేటీఆర్ మాట వినబడుతుండటాన్ని కూడా పార్టీ పెద్దలు సీరియస్‌గానే పరిగణిస్తున్నట్లు సమాచారం. అధికారుల పరంగా జరగాల్సిన ల్యాండ్‌పూలింగ్ వ్యవహారంలో మంత్రి కేటీఆర్‌ను లాగడం ఇదే అదనుగా తన స్వంత పనులను కూడా చక్కబెట్టుకుంటుండటం పార్టీని ప్రజల్లో చులకన చేస్తోంది. ప్రజాప్రతినిధుల పనితీరుపై ఇటీవల జరిగిన సర్వేతో పాటు ఇంటిలిజెన్స్ రిపోర్టులు సైతం కబ్జాల కోణం వెలుగు చూడగా ప్రజల నుండి కూడా ఇతనికి అత్తెసరు మార్కులు కూడా పడలేదని సమాచారం. ఈ నేపథ్యంలో అధిష్టానం ఓ వైపు సదరు నేతపై ఓ కన్నేసి ఉంచగా తాజాగా ఓ భూ వివాదంలో బాధితులు పార్టీ పెద్దల దృష్టికి కూడా తీసుకుపోవడంతో సంబంధిత పోలీస్, రెవెన్యూలో ఇద్దరు అధికారులపై వేటుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది.

**.. తహశీల్దార్ల మెడకు...**

సదరు ప్రజాప్రతినిధి భూ ఆక్రమణల పుణ్యమాని ఇప్పటికే కొందరు పోలీస్, రెవెన్యూ అధికారులు బలిపశువులుగా మారగా తాజాగా ఈ జాబితాలోకి మరో ఇద్దరు తహశీల్దార్లు చేరినట్లు తెలుస్తోంది. పోలీసుల ద్వారా రెవెన్యూ ఒపీనియన్ అడిగించటం, అడిగిందే తడవుగా రిజిస్టర్‌లు తారుమారు చేయడం ఈ ప్రాంతంలో సర్వ సాధారణం కాగా ఈ విషయం హైదరాబాద్ వరకూ చేరడంతో ఇప్పటి వరకు సదరు ప్రజాప్రతినిధికి సహకరించిన, సహకరిస్తున్న తహశీల్దార్లపై ఉన్నతాధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. అదే జరిగితే ప్రస్తుతం ఈ ప్రాంతంలో పనిచేస్తున్న ఇద్దరు తహశీల్దార్లపై వేటు పడటం ఖాయంగా కనిపిస్తోంది.

# పదవులు రావాయే, గౌరవం లేదాయే

(మొదటి పేజీ తరువాయి..)

2001 నుండి నాటి ఉద్యమ నేత కేసీఆర్ వెంట నడిచి పదవుల పైననే ఆశలు పెట్టుకన్న అనేకమంది ఉద్యమ నేతలకు నిరాశే మిగిలింది. 2014-18 ఎన్నికల్లో రెండు పర్యాయాలు అధికారాన్ని చేజిక్కించుకున్న గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ ఎలాంటి ఉద్యమ ప్రస్థానం లేని ఇతర పార్టీల నుండి వలసలను ప్రోత్సహించి కారు పార్టీలో సీఎం కేసీఆర్ గులాబీ పార్టీలో చేర్చుకోవడంతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో గులాబీ పార్టీ రెండు వర్గాలుగా విడిపోయిన విషయం విదితమే. ఇతర పార్టీల నుండి వలస వచ్చి గెలుపొందిన ఎమ్మెల్యేలు తమను పక్కన పెడుతున్నారని ఉద్యమనేతలు లోలోపల కుమిలిపోతున్న విషయం విదితమే. కాగా రాష్ట్రంలో శరవేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి ముచ్చటగా అధికారాన్ని చేపట్టాలన్న అధినేత కేసీఆర్ ఆశలకు పదవులు ఆశించి భంగపడిన తెలంగాణ ఉద్యమ సీనియర్ నేతల నుండి రోజురోజుకు ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న కమలం పార్టీ ఈసారి ఎలాగైనా తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతూ అధికార టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నుండి రాష్ట్ర బిజెపి పార్టీ వలసలను ప్రోత్సహించడం తెలంగాణ ఇచ్చిన పార్టీగా తమను తెలంగాణ ప్రజలు ఈసారి ఆదరిస్తారని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వ్యూహరచన చేస్తుండడం అసెంబ్లీ ఎన్నికలు ఏడాది ముందే ఓరగల్లులో రాజకీయ సందడి నెలకొంది. రాజకీయ చైతన్యం కలిగిన ఓరుగల్లునే సెంటిమెంటుగా భావించిన అన్ని పార్టీల చూపు ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వైపే చూస్తున్నాయి. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ ఓరుగల్లుపైన ప్రత్యేక దృష్టి సారించడంతో ఇటీవలనే నర్సంపేట నియోజక వర్గంలో అధికార టీఆర్ఎస్ పార్టీ నుండి పలువురు ముఖ్య నేతలు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాగా ఉద్యమ ప్రారంభం నుండి కేసీఆర్ వెంట నడిచిన సీనియర్ నేత బిసి యాదవ సామాజిక వర్గానికి చెందిన కన్నెబోయిన రాజయ్య యాదవ్ ఇటీవలనే టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సిఎం కేసీఆర్‌కు షాక్ ఇచ్చారు. వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో సైతం స్థానిక శాసన సభ్యుల ఒంటెద్దు పోకడల వలన పలువురు సీనియర్ నేతలు, కార్పోరేటర్లు గులాబీ పార్టీ వీడడానికి సన్నద్ధం అవుతున్నారు. ఎలాగైనా వలసలను నివారించాలని సిఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఆయా ఎమ్మెల్యేలకు ఆదేశాలివ్వడంతో కారు దిగే నేతలను గుర్తించి ఆయా ఎమ్మెల్యేలను బుజ్జగిస్తున్నట్లు సమాచారం. రెండు పర్యాయాలు గులాబీ పార్టీ వైపే ఉన్న ఓరుగల్లు జిల్లా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఏపార్టీ వైపు ఉంటుందో వేచి చూడాల్సిందే.

# 7న తుది నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి..)

గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కార్యకర్తతో చర్చించి ఈ నెల 7న నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నియోజక వర్గ పరిధిలోని పలు డివిజన్ల కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**బుజ్జగింపులు**

ఇదిలా ఉండగా.. ఎర్రబెల్లి ప్రదీప్‌రావు నివాసానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డెవలప్‌మెంట్ చైర్మన్ మెట్టు శ్రీను చేరుకొని అధిష్టానం ఆదేశాలు అనుగుణంగా చర్చించారు. కానీ ప్రదీప్‌రావు మాత్రం కార్యకర్తల నిర్ణయాన్ని గౌరవిస్తానని వారి నిర్ణయమే తన నిర్ణయం అని చెప్పినట్లు సమాచారం.

# మణుగూరు నుండి మానుకోటకు జీరో ఇసుక

## బయ్యారంలో రెండు ఇసుక లారీల పట్టుకున్న పోలీసులు

**బయ్యారం అగస్ట్ 3ప్రభాతవార్త**




మణుగూరు నుండి మానుకోటకు ఉసికెను గత అనేక నెలలుగా జీరో ఉసుకెను ప్రదానంగా టిప్పర్లద్వారా తరలిస్తూ ప్రభుత్వ అదాయంకు గండికొడూతూ కొందరి అదికారులకు ముడుపులు ఇస్తూ మూడుసువ్వులు అరుకాయలుగా రెండుచేతులా న ం పా ది న స్తు న్నా రు. మంగళవారం రాత్రి 11గంటలసమయంలో మణుగూరునుండి ఇల్లందుమీదుగా బయ్యారం రాగ అప్పటికేవాహనాలను బయ్యారం పోలీసులు తనిఖీలు చేస్తుండంతో ఉసికెతో ఉన్న ఈ రెండు టిపకపర్లను అపి తనిఖీలు చెయ్యగా సరైన ఏబిల్లులు లేకపోవడంతో బయ్యారం ఎస్ఐ రమాదేవి స్థానిక తహశీల్దార్‌కు అప్పగిచారా లేందంటే పోలీసులే ఈ .ఎపి 20 టిసి2344,ఎపి 20 టిఎ 6232 అనే టిప్పర్లపై కేసులు నమోదు చేశారా అనేది తెలియాల్సి ఉంది అయితే ఈ ఉసెకె టిప్పర్లను విడిపించడానికి ప్రజాప్రతినిదులు వత్తిడిచేస్తున్నట్లుగా ప్రచారంజరుతున్నది అయితే మంగళవారం అంటే 2వతేదీరాత్రి 11గంటలనుండి బుదవారం రాత్రి కూడా రామాలయం వద్దనే ఉసికెలారీలు అట్లనే ఉండటంతో ఈ ఉసికెలారీలపై కేసులు నమోదుఅయ్యాయా లేదా అనేది తెలాల్సి ఉంది.

# వజ్రోత్సవ ద్విసప్తాహం వేడుకలను విజయవంతం చేయాలి

**పాలకుర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

ఆగస్టు 8వ తేదీనుంచి ఆగస్టు 22వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా నిర్వహించే వేడుకలను రాష్ట్రం, ఉమ్మడి వరంగల్ జిల్లా, పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఈ ఉత్సవాల రాష్ట్రకమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. బుధవారం పాలకుర్తిలో నిర్వహించిన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, అధికారులతో మంత్రి సమావేశం అయ్యారు. వారికి కార్యక్రమ వివరాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. వేడుకలు 8వ తేదీన స్వత ంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహం ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని, 9న ఇంటింటికి జాతీయ పతాకాల పంపిణీ ప్రారంభోత్సవం జరపాలని చెప్పారు. 10న వజ్రోత్సవ వన మహోత్సవంలో భాగంగా గ్రామగ్రామాన మొక్కలు నాటడం, ఫ్రీడం పార్కుల ఏర్పాటుచేయాలని, 11న ఫ్రీడం రన్ నిర్వహించాలని, 12న రాఖీ దినోత్సవం సందర్భంగా వివిధ మీడియా సంస్థల ద్వారా ప్రత్యేక వజ్రోత్సవ కార్యక్రమాల ప్రసారాలకు విజ్ఞప్తి చేయాలని, 13న విద్యార్థులు, యువకులు, మహిళలు వివిధ సామాజిక వర్గాల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. 14న సాయంత్రం సాంస్కృతిక సారథి కళాకారులచే నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక జానపద కార్యక్రమాలు, ప్రత్యేకంగా బాణాసంచాతో వెలుగు విరజిమ్మడం వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు యధావిదిగా నిర్వహించాలని చెప్పారు. 16న ఏకకాలంలో ఎక్కడివారక్కడ తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన, సాయంత్రం కవిసమ్మేళనాలు, ముషాయిరాల నిర్వహించాలన్నారు. 17న రక్తదాన శిబిరాల నిర్వహణ, 18న ఫ్రీడం కప్‌పేరుతో క్రీడల నిర్వహణ, 19న దావఖానాలు, వృద్ధాశ్రమాల, అనాథ శరణాలయాలలో జైళ్లలో ఖైదీలకు పండ్లు, స్వీట్లపంపిణీ చేయాలని వివరించారు. 20న దేశభక్తిని జాతీయ స్ఫూర్తిని ప్రకటించే విధంగా ముగ్గుల పోటీలు చేపట్టాలని చెప్పారు. 21న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం దాంతోపాటు ఇతర స్థానికసంస్థల ప్రత్యేక సమావేశం నిర్వహించాలన్నారు. 22న ఎల్బీస్టేడియంలో వజ్రోత్సవ ముగింపు వేడుకలు జరుగుతాయని వివరించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు స్వచ్ఛందస ంస్థలు అంతా కలిసికట్టుగా పాల్గొనాలని మంత్రి దయాకర్‌రావు పిలుపునిచ్చారు.

# అదుపుతప్పిన ఆంబులెన్స్..

ఆస్పత్రికి తరలించారు. అతన్ని పరిశీలించిన అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో అతడిని హన్మకొండ తీసుకెళ్లాలని ఆక్సిజన్ తప్పనిసరి అని వైద్యులుతెలుపడంతో వెంటనే అక్కడున్న ఆక్సిజన్ ఆంబులెన్స్ తీసుకుని బయలుదేరగా మండలకేంద్రానికి చేరుకోగానే ఫ్లైఓవర్ ఎక్కి దిగుతుండగా డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్త కారణంగా ఆంబులెన్స్ డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో ఆంబులెన్స్ పల్టీలు కొట్టింది. దురదృష్ట వశాత్తు అందులో చికిత్సకోసం తరలిస్తున్న ముప్పిడి యాదగిరి అనే వ్యక్తికి ఆక్సిజన్ అందక మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతుడిని 108వాహనంలోజనగామ మార్చురీకి తరలించారు. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. కాగా, మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు యాదగిరి మృతదేహంను ఎస్ఎస్‌కె ఆస్పత్రి ముందు ఉంచి ధర్నాచేసి డ్రైవర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని, నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. కాగా, ఆంబులెన్స్ డ్రైవర్‌కు అసలు లైసెన్స్‌లేదని అతడిపై చర్యలు తీసుకోవాలని వారు కోరగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# 4జీ సిగ్నల్ మిషన్ల దొంగల ముఠా అరెస్ట్



## రిమాండ్‌కు తరలింపు

**రాయపర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

సెల్ టవర్ 4జీ సిగ్నల్ మిషన్ల దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం, జిల్లా తిర్మలాయపల్లి, మండలం హాలవత్ తండాకు చెందిన హాలవత్ సోమ్లా, బానోతు సేవా, మునవాత్ అశోక్‌లను గత కొంతకాలంగా సెల్ టవర్‌లోని 4జీ దొంగగనాలకు పాల్పడగా బుదవార మండల కేంద్రంలోని పోలీసులు వేహికిల్ చెకింగ్‌లో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా కనిపించడంతో వాహనాన్ని తనిఖీ చేయగా 4జీ జీవో నోడులను వారి నుండి 6లక్షల విలువ గల 22 సెల్ సిగ్నల్ 4జీ నోడులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి డిమాండ్‌కు పంపినట్లు ఏసీపీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సిఐ సదన్‌కుమార్, ఎస్ఐ బండారి రాజు, హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య, కానిస్టేబుల్ సిహెచ్ రమేష్, తుల సంపత్, బొట్ల రాజులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నిషేదిత గుట్కా, అంబర్ ప్యాకెట్లు పట్టివేత



**నర్సంపేట,ఆగస్టు 3, ప్రభాతవార్త**

నెక్కొండ మండ కేంద్రంలో అనుమానస్పదంగా ఉండి ఎల్బీనగర్‌కు చెందిన కేతిరి స్వామి(44) అనే వ్యక్తి హైదరాబాద్‌లోని బేగంబజార్ నుంచి నిషేదిత 31 వేల రూపాయల గుట్కా, అంబార్ ప్యాకెట్లను తరళించినట్లు సిఐ పులిరమేష్‌గౌడ్ పేర్కొన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసుకొని గుట్కా, అంబర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

# విద్యుత్ వైరు మీద పడి మహిళ మృతి

**టేకుమట్ల(భూపాలపల్లి), ఆగస్టు 3, ప్రభాతవార్త**

టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్ వి గ్రామానికి చెందిన కర్రె కోమల (40) గుమ్మడవెల్లి శివారులో పొలంలో నాటు వేయాడానికి వెళ్ళగా నాటు వేస్తుండగా పొలంలో ఉన్న స్తంభం యొక్క విద్యుత్ వైరు తెగి ఆమె మీద పడడంతో విద్యుత్తు షాకుకు గురైంది. అది గమనించిన తోటి కూలీలు సబ్ స్టేషన్‌కి ఫోన్ చేసి కరెంటు నిలిపి వేయాలని చెప్పారు. అనంతరం 108 సహాయంతో చిట్యాల సామాజిక ఆసుపత్రికి తరలించారు. అప్పటికే కోమల మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. భర్త శ్రీనివాస్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తమాషారెడ్డి తెలిపారు. మృతురాలికి కూతురు కుమారుడు ఉన్నాడు. పోస్టుమార్టం అనంతరం మృతి దేహాన్ని బంధువులకు అప్పచెప్పినట్లు ఎస్సై తమాషారెడ్డి తెలిపారు. విషయం తెలుసుకున్న టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి చిట్యాల సామాజిక ఆసుపత్రిని సందర్శించి



మృతురాలి మృతి గల కారణాల అడిగి తెలుసుకుని తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి తెలుసుకుని తమ ప్రగాఢ సానూభూతిని తెలిపి మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటాము అని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అన్నారు.

# ఈతకు వెళ్లి బాలుడు మృతి

**మహదేవపూర్, ఆగష్టు 3, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామం దగ్గర గల వాగులోకి పెద్దంపేట గ్రామానికి చెందిన కొంతమంది పిల్లలు సరదాగా ఈతకు వెళ్లగా అందులో మేసినేని అఖిల్(15) అనే బాలుడు వాగు లోతు ఎకుక్కవగా ఉండడంతో ఈత రాక అందులో మునిగా చనిపోయినట్లు తెలిపారు. అఖిల్ తండ్రి మేసినేని స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మహదేవపూర్ పోలీసులు తెలిపారు.

# పీజీసెట్ పరీక్షాకేంద్రాన్ని సందర్శించిన ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

తెలంగాణ పీజీఈసెట్ పరీక్ష రెండవరోజు విజయవంతంగా ముగిసింది. ఈ పరీక్ష రెండుకేంద్రాలలోఉదయం, మధ్యాహ్నం విడతలుగా నిర్వహించారు. ఉదయం విడతలో 337మంది విద్యార్థులు హాజరు కాగా, 73మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 211మంది విద్యార్థులు హాజరు కాగా 29మంది గైర్హాజరయ్యారు. ఈ రెండుపరీక్షాకేంద్రాలు ఆయాను డిజిటల్ జోన్, వశిష్ట టెక్నాలజీకి వరంగల్‌లో మొత్తం 650మంది విద్యార్థులకు గాను 548మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 102మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. బుధవారం హాజరైన విద్యార్థులలో ఈసీఈ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విద్యార్థులు, ఎంటెక్ బయోటెక్నాలజీలో ప్రవేశంకొరకు ఈ పరీక్షకు కోవిడ్ నిబంధనలకు అనుగుణంగా హాజరయ్యారని వరంగల్ రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ గాదె సమ్మయ్య తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ ఉన్నత మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి ఎర్రగట్టు లోని ఆయన్ డిజిటల్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరిశీలించినట్లు డాక్టర్ సమ్మయ్య తెలిపారు.

# బందెల బుచ్చయ్య మరణం తీరని లోటు

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు

**ఎల్కతుర్తి, ఆగష్టు 03, ప్రభాతవార్త**



ఎల్కతుర్తి మండలంలోని భావుపేట్‌గ్రామానికి చెందిన బెందెల బుచ్చయ్య కురవృద్ధుడు ఆయన మరణం తీరని లోటని ఎల్కతుర్తి మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు భూర్గుల రామారావు అన్నారు. ఈ సందర్భంగా మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులనుపరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసినట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తమ కుమార్తె మరణంపై

# ఎలాంటి అనుమానం లేదు

**శాయంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

తమ కుమార్తె మరణంపై ఎలాంటి అనుమానం లేదని మృతురాలు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన బుధవారం జరిగింది. మృతురాలు తల్లి భాషబోయిన సక్కుబయి ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. పత్తిపాక గ్రామానికిచెందిన తన చిన్నకుమార్తె బగ్గి సృజన(26) ను సుధాకర్‌కు ఇచ్చి వివాహం జరిపించగా, ప్రస్తుతం వారికి నాలుగు సంవత్సరాల పాప మన్విత ఉందని, ప్రస్తుతం సృజన ఆరునెలల గర్భవతి అని తెలిపారు. కొద్దిరోజుల నుంచి సృజన కడుపునొప్పితో బాధపడుతున్నట్లు తన తల్లి భాషబోయిన సక్కుబాయికి ఫోన్‌ద్వారా చెప్పగా ధైర్యంగా ఉండాలని చెప్పానని తెలిపింది. కానీ మంగళవారం సాయంత్రం ఇంట్లోఎవరూ లేనిసమయంలో ఇంటిలోని రేకుల దూలానికి ఉరివేసుకుని ఉండగా ఆమె కుమార్తె మన్విత చూసి విషయం పక్కవారైన కిరణ్, చిలుకూరి శ్రీకాంత్‌లకు చెప్పగా వారు వెంటనే వచ్చి ఉరివేసుకుని ప్రాణాపాయ స్థితిలోవేలాడుతుండగా ఆమెను ఉరినుంచి



విడిపించగా అప్పటికే మరణించిందని గ్రహించి వారు సుధాకర్‌కు ఫోన్ చేసి తెలిపినట్లు వివరించారు. మృతురాలు తల్లి, కుటుంబ సభ్యులు వచ్చిచూడగా మృతురాలు ఇంట్లోని రేకుల దూలానికి చున్నితో ఉరివేసుకుని చనిపోయిందన్నారు. మృతురాలి తల్లి పోలీసులకు తమకుమార్తె కడుపునొప్పి, వాంతులు భరించలేక ఉరివేసుకుని మృతిచెందినట్లు, ఆమె మరణంపట్ల ఎవరికి ఎలాంటి అనుమానం లేదని ఫిర్యాదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

# విద్యుత్ ఘాతానికి ఎద్దు మృతి

**రాయపర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

విద్యుత్‌ఘాతానికి ఎద్దు మృతిచెందిన సంఘటన బుదవారం మండలంలోని మొరిపిరాల గ్రామంలో చేసుకుంది. బాదిత రైతు ఎనుగల్ ప్రదీప్ కథనం ప్రకారం తన ఎద్దును తీసుకొని పొలం వద్దకు వెళుతుండగా మార్గ మధ్యలో తన పొలం పక్కన గల కరెంట్ పోలు వద్దకు చేరుకోగానే తీవ్రమైన కరెంట్ షాక్‌తో తన దుక్కిటెద్దు మృతి చెందిందని గమనించి రైతు వెంటనే దూరంగా వెళ్లిపోయానని గమనించిన రైతు వెంటనే దూరంగా వెళ్లిపోయానని లేకుంటే తనకు కూడా కరెంట్ షాక్ తగిలి ఉండేదని తెలిపారు. గత వారం రోజులుగా కరెంట్ స్థంబం వద్ద కరెంట్ వస్తుందని అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోకపోవడంతో 50వేల రూపాయల విలువ చేసే ఎద్దు మృతిచెందిందని అధికారులు స్పందించి ప్రభుత్వం తరుపున నష్టపరిహారం అందించాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా స్థానిక పరిహారం అందించాలని ఆవేదన వ్యక్తం చేశాడు. కాగా స్థానిక సర్పంచ్ కుమారుడు యాకుబ్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని రైతు ప్రదీప్‌ను ఓదార్చి అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు.



# వీఆర్‌ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నెకొ ్కండ, ఆగస్టు 3, ప్రభాతవార్త**

వీర్‌ఏల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా జెఏసీ కో-కన్వీనర్ కర్ణకంటి రాజేష్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వీఆర్‌ఏ జేఏసీ పిలుపు మేరకు నిరవదిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏలకు పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని, అర్హులైన వీఆర్‌లేకు పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాలైన పైబడిన వీఆర్‌ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ చైర్మన్ సింగారపు రమేష్, కో చైర్మన్ ఇల్లుటూరి రవికుమార్, సెక్రటరి జనరల్ మహమ్మద్ ఖాసిం, మహమ్మద్ సహెం తదితరులు పాల్గొన్నారు.






## వీఆర్ఏల దీక్షపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలి




**పరకాల, ఆగస్టు 3, ప్రభాతవార్త**

పరకాల పట్టణ కేంద్రంలో వీఆర్ఏల నిరవదిక సమ్మె బుధవారం నాటికి 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏలు రోడ్లను ఊడ్చి నిరసన తెలిపారు. దీక్షకు స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ మా న్యాయంమైన డిమాండ్లను పరిశీలించేందుకు, ప్రభుత్వం ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల స్థానంలో వారసులకు వీఆర్ఏ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన వీఆర్ఏల స్థానంలో కారుణ్య నియామకం చేపట్టాలని తమకు పేస్కేల్ ఇవ్వాలని కోరారు. వీఆర్ఏల పేస్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతలు కల్పించాలని తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత 10 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టిన తమ దీక్షపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన చెందుతున్నారు. ఈ కార్యక్రమంలో సూర రవి, స్వాతి, చిన్న రాజు, అశోక్, రాకేష్,రామకృష్ణ, సాంబయ్య, రవీందర్, అరుణ దేవి, శైలజ విజేందర్, తిరుపతి, నర్సయ్య పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**రాయపర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మండలంలోని తీర్మలాయపల్లి గ్రామానికి చెందిన బండి కొమురయ్య, చెల్లోజు అమృతయ్యలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ సర్పంచ్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు బాదిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్జవెల్లి ప్రసాద్, శేఖర్, రాజు, దేకుడు దేవేందర్, బొమ్మెర శంకరయ్య, వంగాల మహిపాల్, వశపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలను కొనసాగించాలి

**నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**

అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని 12వ రోజు రిలే నిరాహార దీక్షలో కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ అన్నారు. బుధవారం ఆర్అండ్‌బి గెస్ట్ హౌజ్ ముందు ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని చేపట్టిన దీక్షకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మునిగె యాకోబ్, అందెరవి, కల్లెపెల్లి ప్రణయ్‌దీప్‌లు మాట్లాడుతూ మాదిగ అమరవీరుల ఆశయాలను కొనాసగించాలని పోరాటమే పార్లమెంట్ ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల సునిల్, కొండపల్లి లావణ్య, గుంపుల మాలతి, మిట్టపల్లి రాధిక, మునిగె యాకూబ్, వేల్పుగొండ రాజు తదితరులు పాల్గన్నారు.



## రౌడీషీటర్లు తిరుమార్చుకోకుంటే కఠిన చర్యలు



ఏసీపీ జూపల్లి శివరామయ్య

**పరకాల, ఆగస్టు 3, ప్రభాతవార్త**

వివిధ నేరాలకు పాల్పడిన రౌడీషీటర్లు ఇకపై తీరు మార్చుకోకుంటే కఠినంగా వ్యవహరిస్తామని పరకాల ఏసీపీ జూపల్లి శివరామయ్య హెచ్చరించారు. పరకాల పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో బుధవారం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల కేసులకు సంబధించి ఆరా తీశారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేంక్షించేది లేదని హెచ్చరించారు. రౌడీషీటర్లు కుటుంబ సభ్యులు గుర్తుచేసుకుంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.పట్టణంలో, గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ పుల్యాల కిషన్, ఎస్ఐలు ప్రశాంత్ బాబు, శివకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలుర పాఠశాలను సందర్శించిన ఎంఎంఎస్ఎఫ్ నాయకులు

**పరకాల, ఆగస్టు 3, ప్రభాతవార్త**

పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న బాలుర ఉన్నత పాఠశాలను ఎంఎస్ఎఫ్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా పరకాల మండల అధ్యక్షులు బొజ్జ హేమంత్ మాట్లాడుతూ స్థానిక ఎంఇవో అధికారంలో ఉండి అలాగే జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్గా విధులు నిర్వహిస్తూ పాఠశాలను పట్టించుకోవడం లేదని ఆఎ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో సరైన తరగతులు జరగక సమయం వృదా చేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు సరైన పాఠాలు జరగక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.స్వీపర్ లేక విద్యార్థులే ఉదయం పూట పాఠశాల తరగతి గదులు ఊడుస్తున్నారన్నారు. బడిగంట కూడా విద్యార్థులే కొట్టవలసిన పరిస్థితి దాపురించిందని త్రాగునీరు, భోజనం చేసే ముందు ప్లేట్లు చేతులు కడుక్కోవాలని వాడకం నీరు కూడా లేవన్నారు. భోజనం చేసే ముందు ప్లేట్స్ కడుక్కోవడానికి బావిలో నుండి విద్యార్థులు తోడుకునే కడుగుతున్నారని, నీరు తోడే క్రమంలో విద్యార్థులు అదుపు తప్పి బావిలో



పడే ప్రమాధం ఉందని తెలిపారు. మరుగుదొడ్లు సరిగ్గా లేవని దుర్వాసన, శుభ్రత లేకుండా ఉన్నాయని ఇలా పలు రకాల సమస్యలతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంతకు ముందు కూడా ఎంఇవోకు ఫిర్యాదు చేసిన స్పందించడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఎంఇవో స్పందించి సమస్యలను తీర్చకుండా రాభోయే రోజుల్లో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇవెస్ఎఫ్ మండల కార్యదర్శి కోకిల ప్రేమ్, విద్యార్థి నాయకులు ఒంటేరు వరుణ్, రేణిగుంట్ల వంశీ, కార్తిక్, కృష్ణ, అజయ్, వినయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజయ్యకు రాజకీయ జన్మనిచ్చింది కాంగ్రెస్‌పార్టీ



మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు3, ప్రభాతవార్త:**

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేకు రాజకీయ జన్మనిచ్చింది కాంగ్రెస్‌పార్టీ మాత్రమేనని మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య అన్నారు. బుధవారం డివిజన్‌కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తల్లిచనుబాలు తాగి రొమ్మును గుద్దినట్లు ఉంది ఎమ్మెల్యే రాజయ్య వైఖరి అని విమర్శించారు. తనకు కాంగ్రెస్‌పార్టీ తరుపున టికెట్ ఇస్తే ఎమ్మెల్యేగా గెలిచిన రాజయ్య ఎస్సీ ఉపకులాల ఆత్మీ సమావేశంలో ఎమ్మెల్యే పదవి తన కాలిచెప్పుతో సమానం అనడం అతని అహంకారానికి నిదర్శనం అన్నారు. ఆనాటి తెలంగాణ ఉద్యమంలో రాజయ్య రాజీనామా చేసి రాష్ట్రసాధనలో పాల్గొనకపోతే ప్రజలు తరిమికొడతారనే భయంతో రాజీనామా చేసి త్యాగం చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ సెంటిమెంట్‌తో గెలిచిన రాజయ్య తన సొంత టాలెంట్‌తో గెలిచినట్లుగా బిల్డప్పు ఇవ్వడం హాస్యాస్పదం అన్నారు. రాజయ్య ఏ ఒక్కరోజుకూడా మిలియన్ మార్చిలో పాల్గొనలేదని, ఎప్పుడుకూడా కాకతీయ యూనివర్శిటీకి రాలేదని వ్యాఖ్యానించారు. ఆనాడు పార్లమెంట్‌లో 275ఓట్లతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లుకై సోనియాగాంధీని ఒప్పంచి తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేయించింది తామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో ఉన్నవారంతా తెలంగాణ ద్రోహులని, సీఎం త్యాగం చేసిన వారిని విస్మరించారని మండిపడ్డారు. కేసీఆర్ రాజయ్యను ఉపముఖ్యమంత్రి పదవినుంచి తొలగిస్తే తప్పుని ఖండించింది తానేనని తెలిపారు. చేసిన మేలు మరిచిపోయిన రాజయ్యకు నియోజకవర్గ ప్రజలు కర్రుగాల్చి వాతపెట్టడం ఖాయమన్నారు. రాజయ్యను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలను అవమానం చేసేవిధంగా ఎమ్మెల్యేపదవి కాలిచెప్పుతో సమానం అనడం సిగ్గుచేటన్నారు ఎమ్మెల్యే వెంటనే నియోజకవర్గ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. పీసీసీ రాష్ట్ర కారయదర్శి చేపూరి వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ లేకపోతే రాజయ్య పిల్లల దవఖానలో కూర్చునేవాడని, ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేసే వరకు రాజయ్యను తరిమికొడతామన్నారు. సమావేశంలో జిల్లాకార్యదర్శి చింత ఎల్లయ్య, ఎస్సీసెల్ రాష్ట్ర నాయకులు చేపూరి చిరంజీవి, మండల ప్రధానకార్యదర్శి సింగపురం నాగయ్య, సింగపురం వెంకటయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్ నాయికులు పాల్గొన్నారు.

## చంద్రయ్యపల్లి గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన

**దుగ్గొండి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామ పంచాయతీ రికార్డులను డీఎల్‌పివో వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. ముందుగా డంపింగ్ యార్డు పల్లె ప్రకృతి వనం స్మశాన వాటికలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిచెత్త పొడిచెత్త ఎక్కడ పడితే అక్కడ వేయవద్దన్నారు. గ్రామపంచాయతి రికార్డులను పూర్తి స్థాయిలో రాయాలన్నారు. గ్రామ పంచాయతి సిబ్బంది సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వర్షాకాలంలో సిబ్బంది పారిశుద్య పనులపై దృష్టి పెట్టాలన్నారు. డ్రైనేజి కాల్వలు గ్రామాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లాటి భవాని కేశవరెడ్డి, పంచాయతి కార్యదర్శి రజినిలు ఉన్నారు.



## మౌళిక బాషాగణిత సామార్థ్యాలపై శిక్షణ

**దుగ్గొండి, ఇగస్టు 3, ప్రభాతవార్త**

విద్యార్థులకు గణతం సులభతరంగా బోధించేందుకు కృషి చేయాలని కోరు స్డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో బుధవారం తొలిమెట్టు మౌళిక బాషా గణి సామార్థ్యాల సాధన రెండో విడుత కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు గణితంపై విద్యార్థులకు మెలకువలు పాటించి బోధించాలన్నారు. బాషా నైపుణ్యం పెంపొందించే విధంగా పాటు పడాలన్నారు. గణితంపై మక్కువ పెంచే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు నర్సింహులు, శ్రీనివాస్, కైలాసం రాంమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలపై పట్టింపు లేని పాలకులు

## ఓరుగల్లు నగరాభివృద్ధిపై ప్రభుత్వం చిన్నచూపు
## బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ: అధికార టీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు ప్రజల సమస్యలపై పట్టింపు లేదని ఓరుగల్లు నగరాభివృద్ధిపై ఒక ప్రణాళిక లేక ప్రజలకు నరకం చూపిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. బుధవారం నగరంలోని ముప్పు ప్రాంతాలను భారీ వర్షాలకు నీట మునిగిన కాజీపేటలోని 47 డివిజన్ పరిధిలోని వీధులను ఆమె స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ నగరం భారీ వర్షాలకు నీట మునగగా నగర పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ముంపుకు గురైనా ప్రాంతాలకు ఎలాంటి నిధులు కేటాయించకపోవడం శోచనీయమని, ముంపు ప్రాంతాల ప్రజలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. ముంపుకు గురైన కాలనీ ప్రజలు పలుసమస్యలు ఆమె దృష్టికి తీసుకురాగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ ప్రావీణ్యకు ఆమె ఫోన్ చేసి సమస్యలను వివరించారు. నగరాభివృద్ధికి కేంద్రం కోట్ల రూపాయలు కేటాయిస్తే ఇక్కడి పాలకుల అశ్రద్ధ వలన అవి నీరు గారిపోయాయన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు టీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెపుతారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేషిని సదానందం గౌడ్, కందగట్ల సత్యనారాయణ, చాంద్ పాషా, శ్రీకాంత్, శివ, రవితేజ, మల్లికార్జున్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.




# ఆరె కులస్తులను ఓబిసిలో చేర్చాలి

## రాష్ట్ర అధ్యక్షులు చెట్టిపల్లి శివాజి



ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:
తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న ఆరె కులస్తులను ఓబిసి జాబితాలో చేర్చాలంటూ బుధవారం ఢిల్లీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టిపల్లి శివాజి ఆధ్వర్యంలో నాయకులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని, బిజెపి జాతీయ నాయకులు వివేక్ వెంకటస్వామిని కలిసి సమస్యను వివరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి, వెంకటస్వామిలు సోషల్ జస్టిస్ సెక్రటరీలను కలిసి ఆరె కులస్తుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే డిల్లీలో ఉన్న రాజ్యసభ సభ్యులు ఆర్. క్రిష్ణయ్యను కలిసి సమస్యను వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు మహాఔషదం తల్లిపాలు



నెక్కొండ, ఆగస్టు 3, ప్రభాతవార్త
పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు, రోగ నిరోదక శక్తిని పెంచే మహా ఔషదం తల్లిపాలు అని అప్పల్‌రావుపేట పాఠశాల ఉపాధ్యాయురాలు భూలక్ష్మి, గీతలు అన్నారు. గురువారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని అప్పల్‌రావుపేట, ఔసలితండాల్లో తల్లిపాల విశిష్టతపై స్థానిక అంగన్‌వాడి కేంద్రంలో తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ వమేశ్వరి, సుజాత, ఆయాలు, తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన దొంతి



నల్లబెల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త
మండలంలోని ముచ్చింపుల గ్రామానికి చెందిన కక్కెర్ల సురేష్‌గౌడ్, లింగమ్మ దంపతుల కుమారుడు శ్రీకాంత్, సుకన్యల వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి, బుధవారం హాజరై ఆ నూతన దంపతులను ఆశీర్వదించారు.వీ వెంట నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, నర్సంపేట అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్, జిల్లా నాయకులు అనిల్, యువజన కా ంరగెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, మాజీ ఎంపిటిసి ఇఫ్తారి శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా బోనాల వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త
పోచమ్మతల్లి బోనాల వేడుకలు బుధవారం మండలంలో ఘనంగా జరిగాయి. ఈ మేరకు చెన్నారావుపేట గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సతీష్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులంతా అమ్మవారికి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. అలాగే గ్రామంలోని మహిళలంతా పిల్లాపాపలు, కుటుంబ సభ్యులతో పోచమ్మ గుడి వద్దకు తరలివెళ్లారు. బోనాలు, బట్టలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాడిపంటలతో , పిల్లాపాపలతో కుటుంబ సభ్యులంతా చల్లంగా ఉండాలని వేడుకున్నారు.



# పేద కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త
పేద కుటుంబాలకు టిఆర్ఎస్ ప్రభుత్వ ఎల్లప్పుడు అండగా ఉంటుందని మండల రైతుబంధు డైరెక్టర్ పెంచ శ్రీదేవి అన్నారు. అక్కల్‌చెడ గ్రామ శివారు కట్టయ్యపల్లికి చెంది టిఆర్ఎస్ కార్యకర్త తాటి వీరయ్య కొన్ని నెలల క్రితం అకాల మరణం చెందారు. బాదిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి భరోసా కల్పించారు. ఇందుకు గాను ప్రభుత్వం నుండి రైతుబీమా ద్వారా మంజూరి అయిన చెక్కును బాదిత కుటుంబానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుదవారం అందించారు. ఇందులో పాల్గొన్న రైతు బందు సమితి మండల డైరెక్టర శ్రీదేవి మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. దీంతో ఎంతో మంది పేద కుటుంబాలకు ఆదరణ లభిస్తుందన్నారు. ఇందుకు బాదిత కుటుంబాలు ప్రభుత్వానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి రుణపడి ఉంటారన్నారు.

# వీఆర్ఏ మృతిపట్ల సంతాపం



చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త
వీఆర్ఏ మృతిపట్ల తోటి మండల వీఆర్ఏలు సంతాపం తెలిపారు. లింగగిరి గ్రామానికి చెందిని వీఆర్ఏ చెన్నమల్లు కోవిడ్ భారిన పడిన ఎంజిఎంలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ఘటన పట్ల వీఆర్ఏలు తీవ్ర ద్రిగ్భాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక దీక్షా శిబిరం వద్ద వీఆర్ఏలు మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. భాదిత కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల జెఎసి మండల చైర్మన్ శీలం రాజు, గొల్లపెల్లి రాజశేఖర్, చాగంటి శివకోటి, నిమ్మనబోయిన నగేష్, స్రవంతి, శ్రీలత, కాంతయ్య, కృష్ణప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ ప్రాంత చట్ట సవరణకు వ్యతిరేకంగా ఆదివాసీ సమాజం ఉద్యమించాలి



నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త
షెడ్యూల్ ప్రాంత చట్ట సవరణకు వ్యతిరేకంగా ఆదివాసీ సమాజం ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ జిల్లా నాయకులు గట్టి కృష్ణ అన్నారు. బుధవారం అందుకు సంబందించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల గూడల్లో లభ్యమవుతున్న ఆదివాసి సంపదను, అడవి భూములను దేశంలో రెండోసారి అధికారంలో ఉన్న మోడి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు ఆదివాసీ హక్కులను హరించి వేసేందుకు షెడ్యూల్ ప్రాంతాలలో ఆదివాసీ చట్టాలను సవరిస్తూ ఆదివాసీలను అడవి నుంచి తరిమివేయుటకు మోడి ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న చట్టాలను సవరిస్తు ఉందని దీని వల్ల ఏజెన్సీల్లో ఉన్న ఆదివాసీ సమాజం తమ హక్కులను పూర్తిగా కోల్పోవడమే కాకుండా కార్పొరేట్ కంపెనీల చేతుల్లో కూలీలుగా మారే ప్రమాధం ఏర్పడుతుందన్నారు. ఒక ఆదివాసీ గిరిజనవమిళలు గొప్పలు చెప్పుకుంటున్న మోడి ప్రభుత్వం దమ్మున్న లక్షలాది మంది ఆదివాసీలు జీవిస్తున్న ప్రాంతాలను వారి ఆధీనంలో ఉన్న లక్షలాది రూపాయల ఖనిజ సంపదను మోడిప్రభుత్వం మాట్లాడి ఉంటే కార్పొరేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆబర్ల రాజన్న, మొగిళి ప్రతాప్‌రెడ్డి, ప్రగతి శీలయువజన సంఘంరాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్, జిల్లా సహాయ కార్యదర్శి దనుసరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ మారే నాయకులకు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు

శాయంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:
అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి ఆర్థికంగా లాభపడిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కన్నతల్లి లాంటి కాంగ్రెస్‌పార్టీ కష్టాలలో ఉన్నప్పుడు పార్టీకి తన గెలుపుకోసం కష్టపడిన కాంగ్రెస్ కార్యకర్తలను అండగా ఉండాల్సి ందిపోయి వేలకోట్ల రూపాయల కాంట్రాక్టు పనుల కోసం కాంగ్రెస్‌పార్టీకి వెన్నుపోటు పొడిచే ఇతర పార్టీలలోకి వెళ్లడం సిగ్గుచేటని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల చెమట చుక్కలతో అధికారం అనుభవించిన మునుగోడు ఎమ్మెల్యేరాజగోపాల్‌రెడ్డికి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల నాయకులు మారపల్లి కట్టయ్య,కొమ్ముల విష్ణు, మల్లికార్జున్, సునీల్ పాల్గొన్నారు.






# లింగగిరిలో కోవిడ్ నిర్ధారణ వైద్యశిబిరం



**చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మండలంలోని లింగగిరి గ్రామంలో బుదవారం కోవిడ్ నిర్ధారణ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన కుక్కల చెన్నమల్లు అనే వ్యక్తి కోవిడ్ భారినపడి ఎంజీఎంలో చికిత్స పొందుతూ మంగళవారం మరణించిన విషయం తెలిసింది. దీంతో అప్రమత్తమైన చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి ఉషారాణి గ్రామానికి చేరుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మొత్తం 55మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్‌గా వచ్చిందన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రస్తుతం కోవిడ్ కేసులు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.తగు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. కాగా ఎంపిడివో దయాకర్, గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్‌లు శిబిరం ఏర్పాట్లు, ఇతర పారిశుద్ధ్య నివారణ చర్యలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుధారాణి, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**కోవిడ్ భారిన మరో ముగ్గురు వీఆర్‌ఏలు....**

కోవిడ్ మహమ్మారి వీఆర్‌ఏలను పరుగులు తీస్తుంది. ఇప్పటికే ఒకరు మృతిచెందగ మరో వ్యక్తి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది.కాగా బుదవారం మరికొంత మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో ముగ్గురికి నిర్ధారణ అయినట్లు వైద్యులు పేర్కొన్నారు. కొంత మందిలో స్వల్ప లక్షణాలు ఉండగా మరికొంత మందిలో ఎలాంటి లక్షణాలు లేకుండానే పాజిటివ్‌గా రావడంతో వారు అయోమయం చెందుతున్నారు. జాగ్రత్తలు తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని వైదు ్యలు పేర్కొంటున్నారు. కాగా దీక్షలో కూర్చున్న వీఆర్‌ఏలు కోవిడ్ భారిన పడుతుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణి



**నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**

పట్టణంలో 4వ అంగన్‌వాడి కేంద్రంలోని ప్రీస్కూల్ విద్యార్థి విద్యార్థులకు డీడబ్ల్యూవో వి. శారద ఏకరూప దుస్తులను పంపిణి చేశారు. వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి వీ.శారద చొరవతో వారికుమార్తె ఆర్థికసహకారంతో 4వ అంగన్‌వాడి కేంద్రంలోని 26మంది విదాయర్థి విద్యార్థులకు ఒక్కొక్కరికిరెండు జతలచొప్పున యూనిఫామ్ కుట్టించి అందించారు. అనంతరం వారు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల విశిష్టతపై తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో రాధిక, ఏసీడీపీవో విద్య, సెక్టార్ సూపర్‌వైజర్, పీ.ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో 58 మిల్లీమీటర్ల వర్షాపాతం

**నల్లబెల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మంగళవారం రాత్రి నుండి బుదవారం ఉదయం లోపు నల్లబెల్లి మండలంలో 58 మి.మీ అత్యధిక వర్షపాతం నమోదైనట్లు స్థానిక తహసీల్దార్ దూలం మంజుల పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వర్ష సూచిక, కొలతకు సంబందించిన యంత్రం ద్వారా ఈవర్షాపాతాన్ని లెక్కద్వారా నమోదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

# పాఠశాల ప్రాంగణం బురదమయం పట్టించుకోని పాలకులు

## నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాల నాయకులు



**నల్లబెల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేందుకు కార్పొరేట్ స్థాయిలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తుంటే అలాంటి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నడవడానికి సైతం వీలు కాకుండా బురదమయంగా మారుతుంది. ఈ సంఘటనపై విద్యార్థి సంఘాల నాయకులు ఆ బురద ప్రాంగణంలో కూర్చొని విద్యార్థుల ద్వారా నిరసన తెలియజేసిన సంఘటన మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాటు అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలకు ఈ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం తరుచు బురదమయంగా మారుతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యాడని విద్యార్థి సంఘాల నాయకులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అటు విద్యాశాఖాధికారులు, ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి పెట్టక పెవడం పట్ల ప్రభుత్వ విద్యారంగంపె స్పష్టత కరువైందని వారు పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభమె రెండు నెలలు కావుస్తున్నా ప్రారంభానికి ముందే ఇలాంటి సమస్యలు పరిష్కరించాల్సింది పోయి ఎక్కడి గొంగడి అక్కడ లాగానే పాఠశాలలు ఉండటం బాదాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికి ఇలాంటి సమస్యలు ఏర్పడటంతో పాఠశాలల్లో చేరిన విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల బాట పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి పెట్టి ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సౌకర్యాలు కల్పించాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్, తెలంగాణ దళిత విద్యవంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు పులి రమేష్‌గౌడ్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొని వారం రోజుల్లో సమస్యల పరిష్కారం కానట్లయితే జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు.

# ఘనంగా తల్లిపాల వారత్సవ వేడుకలు

**చెన్నారావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**

అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవ వేడుకలు చెన్నారావుపేట గ్రామంలో బుదవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకలను పురస్కరించుకొని అంగన్‌వాడి కార్యకర్తలు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఫ్లేక్సీలు చేబూని గ్రామంలో ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పి కోలప్షన్ సభ్యులు ఎండి.రఫి, వార్డు సభ్యులు రాసమల్ల సతీష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగ బాపునగర్‌లో జరిగిన ర్యాలీలో గ్రామ సర్పంచ్ మంగమ్మ, అంగన్‌వాడి టీచర్ సుగుణ రాణి, హెచ్‌ఎం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

తల్లిపాల వారోత్సవాలు గత మూడురోజులుగా మండలంలోని నల్లబెల్లి సెక్టర్, రుద్రగూడెం సెక్టర్ పరిధిలోని అంగన్‌వాడిల ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుదవారం ఏసిడిపివో ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై తల్లిపాల విశిష్టతపై బాలింతలకు, మహిళలకు అవగాహన కల్పించారు. తల్లిపాలు పిల్లలకు ఆయువు పట్టు అని అందులో ముర్రుపాలు ఇంకా చిన్నారులకు భలమైన ఆహారమని ఆమె సూచించారు తల్లులు పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం వల్ల పిల్లలకు సరిపోను పాలు అందజేయగలుగుతారని ఆమె తెలిపారు అనంతరం ఆయా గ్రామాల్లో తల్లిపాల విషిష్టతపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అంగన్‌వాడిలు,సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.





# మృతుని కుటుంబానికి బియ్యం సహాయం

**నల్లబెల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన పొడేటి పెద్ద సామ్యేల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబాన్ని బుదవారం పరామర్శించిన వార్డు సభ్యులు, ఉపసర్పంచ్ లతనాగేశ్వర్‌రావు, పరికి నవీన్, పెద్దబోయిన రాజన్న, వేల్పుల రవిలు ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేయడంతో పాటు 50 కిలోల బియ్యాన్ని మృతుని కుటుంబానికి అందజేశారు. వీరి వెంట స్థానికులు మామిడి వేణు, పొడేటి కిషోర్, నాగెల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతన్నలపాలిటి పెన్నిధి



**నర్సంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త**

టిఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను రైతన్నలకు అందిస్తున్న పెన్నిదిలా నిలుస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుదవారం మండలంలో వేరు వేరు కారణాలచే అకాల మరణం పొందిన నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 22మంది రైతుల కుటుంబాలకు రైతుబీమా చెక్కులను, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన 111 మంది బాదిత కుటుంబాలకు 3లక్షల 54వేల రూపాయల నష్టపరిహార చెక్కులను ఎమ్మెల్యే పెద్ది అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, అన్నిమండలాల ఎంఆర్వోలు, వ్యవసాయ అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామార్థ్యాన్ని పెంపొందించాలి

**దుగ్గొండి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

విద్యార్థుల సామార్థ్యంను పెంపొందించాలని జిల్లా అబ్జర్వర్ పాకనాటి రాజేష్ అన్నారు. మండలంలోని మందపల్లి ప్రాథమిక పాఠశాలలో బుదవారం విద్యార్థులకు ప్రాథమిక స్థాయి తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎన్ పేస్ లైన్ టెస్ట్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్లి పాఠాలను బోధించాలన్నారు. విద్యార్థుల సామార్థ్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి, ఇన్విజిలేటర్ బోనుతు చంద్రికలు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## అమ్మపాలు అమృతంతో సమానం

**'తల్లిపాల కోసం ముందడుగు వేద్దాం ....**

**అవగాహన కల్పిస్తూ మద్దతునిద్దాం' !**

**తల్లిపాల వారోత్సవాలలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి**

*గోవిందరావుపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:*

తల్లిపాలు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి అన్నారు. గోవిందరావుపేట మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. సీర్‌పీఎఫ్ కేర్ ఇండియా ప్రతినిధి సాయి ప్రియ రూప్ సింగ్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్ వైజర్ కళావతి ముఖ్య అతిధిగా హాజనైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డపుట్టగానే తల్లి ముర్రుపాలు పాట్టించాలని, ముర్రుపాలు పట్టించడం వల్ల బిడ్డ శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని సూచించారు. ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని అన్నారు. తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు తల్లులకు, గర్భిణీలకు అవగాహన కల్పించే విధంగా ప్రదర్శన రూపంలో తల్లి ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లలో తల్లులు, గర్భిణీలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశాన్ని ఆమె వివరిస్తూ ' తల్లిపాల కోసం ముందడుగు వేద్దాం .... అవగాహన కల్పిస్తూ మద్దతునిద్దాం' ! అంటూ నినాదాలు చేశారు. తల్లిపాలు వారోత్సవాలు ఆగస్టు 1వ తేదీ నుంచి 7వతేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆవమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్. రామచందర్, వార్డు మెంబర్‌లు స్కూల్ ప్రాధానోపాధ్యాయులు, అంగన్ వాడీ టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 3, ప్రభాతవార్త:*

తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్‌వాడీ టీచర్‌లు శ్రీలత, రాజేశ్వరిలు అన్నారు. జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలైన బెస్తవాడ -1, ఒడగూడెం -2 సబ్ సెంటర్‌ల పరిధిలోని బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రభుత్వం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించబడుతాయని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోగా తల్లి ముర్రు పాలు పట్టించాలని, దీందో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎలాంటి వ్యాధులు [illegible]రి చేరవని తెలిపారు. సరైన అవగాహన లేక తల్లులు బిడ్డలకు ముర్రు పాలు పట్టించకపోవడం జరుగుతుందని దీంతో పిల్లలు పలు వ్యాధుల భారిన పడే అవకాశం ఉంటుందని అన్నారు. తల్లిపాలలో ఖనిజాలు, మాంసకృతులు, విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటాయని సూచించారు. బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం ద్వారా తల్లికి రొమ్ము క్యాన్సర్ వంటివి దరి చేరవని తెలిపారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లి శ్రేష్టమైనవని, 6 నెలల తరువాత అధనపు ఆహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ, సుజాత, ఆశా వర్కర్లు, మాలవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## చేనేత భీమా నేతన్నలకు ఆర్థిక బరోసా

**ములుగు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డిపి. జనార్ధన్**

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 3, ప్రభాతవార్త:*

చేనేత భీమా నేతన్నలకు, పద్మశాలీ కుటుంబాలకు ఆర్థిక బరోసానిస్తుందని, ములుగు జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షులు డిపీ. జనార్ధన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు చేనేత భీమా పథకం కింద రూ. 5 లక్షలు ప్రకటిండచం పట్ల సీఎం కేసీఆర్, కేటీఆర్‌లకు ములుగు జిల్లా పద్మశాలీల సంఘం తరుపన ప్రత్యేక కృతజతలు తెలిపారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రంలలో పద్మశాలీ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రపు శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెండం హేమాద్రి, జనరల్ సెక్రటరీ చిప్ప అశోక్, కోశాధికారి చెంచు రమేష్‌లు పాల్గొన్నారు.



## తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

## ఎంపీటీసీ ఇండ్ల సుజాత

*ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :*

తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని బండారు పల్లి ఎంపీటీసీ ఇండ్ల సుజాత అన్నారు. తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని బుధవారం బండారుపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ తల్లి ప్రతి రోజు పౌష్టికాహారం భుజిస్తూ బిడ్డకు పాలిచ్చి సంరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌తో పాటు ఆశావర్కర్, ఆయా గ్రామస్థులు పాల్గొన్నారు



## లచ్చులు కుటుంబానికి పరామర్శ

*వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎరుకల లచ్చులు ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు బొచ్చు సమ్మయ్య గ్రామానికి చేరుకొని మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపాని న్ వ్యక్తం చేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు అబ్బ గోపాల్ రెడ్డి, నాయకులు జూకంటి భద్రయ్య, రాజయ్య, శంకరయ్య, రమేష్, రాజు పాల్గొన్నారు.



## మంత్రి తల్లికి నివాళులర్పించిన పోమా నాయక్

**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తల్లి దస్మా (80) ఇటీవల మృతి చెందగా టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పోమా నాయక్ బుధవారం పెద్ద తండాకు చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రిని పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట టి న్యూస్ రిపోర్టర్ పోలోజు రామ్మూర్తి, వరంగల్ జిల్లా యువజన నాయకుడు



మునువంటి విష్ణువర్థన్ తదితరులు ఉన్నారు.

## లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలి

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్**

*వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :*

లక్ష్మీదేవిపేటను మండలంగా ప్రకటించాలని బిజెపి మండల అధ్యక్షులు



భూక్య జవహర్ లాల్ అన్నారు. సాధన సమితి ఆధ ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద చేపడుతున్న దీక్షా శిభిరానికి ఆయన మంగళవారం సందర్శించి మద్ధతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనే రెండవ అతిపెద్ద గ్రామమని లక్ష్మీదేవిపేట అన్ని రకాలుగా అర్హతలు కలిగి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత ్వం ప్రత్యేక శ్రద్ధతో గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతు కుటుంబానికి బిజెపి పరామర్శ

**బిజెపి అండగా ఉంటుంది**

**మండల అధ్యక్షులు జవహర్ లాల్**

*వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :*

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన



రైతు కూలీ గౌని సత్యం కుటుంబాన్ని బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ బుధవారం పరామర్శించి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు కారుపోతుల యాదగిరి, గంగుల రాజ్ కుమార్, ధరంసింగ్, తంగళ్లపల్లి శ్రీధర్, తక్కళ్లపల్లి సుమన్ రావు, కారుపోతుల దేవందర్, సంతోష్, శరత్, కిరణ్, సోనాసింగ్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

*వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మృతి చెందిన రైతు గౌని సత్యంకు తన ఒక్కగానొక్క కూతురు శిరీష తలకొరివి పెట్టింది. సత్యం రెండు రోజుల క్రితం పొలం పనులు చేస్తుండగా గుండె పోటు వచ్చి మృతి చెందాడు. ఈ క్రమంలో ఆయన అంత్యక్రియలు బుధవారం నిర్వహిoచారు. మృతునికి ఒక్కతే కూతురు కావడం, కొడుకులు ఎవరు లేకపోవడంతో అన్నీ తానై తలకొరివి పెట్టింది. ఈ పరిస్థితిని చూసిన కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.



# రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ఒరిగేదేమీ లేదు

**రేవంత్ రెడ్డిపై చేసిన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

**కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధనకార్యదర్శి సీతక్క**



**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

మునుగొండ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రాజీమాతో మునుగొండ ప్రజలకు ఒరిగేది ఏమి లేదని కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి అధ్యక్షతన బుధవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీని బలోపేతం చేస్తున్న రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు రాజగోపాల్ రెడ్డికి లేదని, ఆయన పై చేసిన వాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆమె తెలిపారు. తెలంగాణ కోసం కొట్లాడుతామని చెప్పుకునే కొంత మంది మునుగు వీరులు తమ ఆర్థిక లావాదేవీలను కాపాడకునేందుకు కన్నతల్లి లాంటి కాంగ్రేస్ పార్టీనే అవమానిస్తున్నారని ఆమె అన్నారు. నరేంద్ర మోడీ, అమిత్ షా ఇచ్చే కాంట్రాక్టులకు ఆశపడి కాంగ్రేస్ పార్టీకి ద్రోహం చేయడం సరికాదని ఆమె హితవు పలికారు. సోనియా గాంధీని ఈడీ వేధిస్తుంటే కొంత మంది మోడీ, అమిత్ షా వద్దకెళ్లి కాంట్రాక్టుకు సంబంధించి ఒప్పందం కుదుర్చుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. బిజెపి ఎనిమిదేళ్ల పాలనలో డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచారని, త్వరంలో వచ్చే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు గుణపాఠం చెబుతారని సీతక్క అన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి రవళి రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వెంకటాపూర్ వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్ ఉన్నారు.



## ఇంటర్ పరీక్షలకు 141మంది విద్యార్థుల గైర్హాజరు

**జనగామ టౌన్, ఆగస్టు3, ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ అడ్వాన్ సప్లిమెంటరీ పరీక్షలు మూడవరోజు బుధవారం జనగామ జిల్లా వ్యాప్తంగా 12పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం ప్రథమ సంవత్సరం గణితం, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలకు 1099మంది పరీక్ష రాయాల్సి ఉండగా 108 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 991మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మధ్యాహ్నాం నిర్వహిం చిన ద్వితీయ సంవత్సరం పరీక్షలలో 664మందికి గాను 33 మంది గైర్హాజరు కాగా 631మంది హాజర య్యారన్నారు. కాగా, ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 141మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజైనట్లు తెలిపారు. పరీక్షలకు కన్వీనర్ బైరిశ్రీనివాస్, సభ్యురాలు వి.లలిత పాలకుర్తి, జిల్లాకేంద్రంలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. అదేవిధంగా పరీక్షల కమిటీ సభ్యులు శ్రీధర్ల ధర్మేంద్ర, జఫర్‌గడ్, ఘనపురం పరీక్షాకేంద్రాలను సందర్శించినట్లు తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం నర్మెట, జిల్లాకేంద్రంలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరిశీలించగా, సిట్టింగ్ స్క్వాడ్ బృందం దేవరుప్పుల, నర్మెట, జిల్లాకేంద్రంలోని పరీక్షా కేంద్రాలను సందర్శించినట్లు పరిశీలించినట్లు తెలిపారు.



## తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ సరోజిని దేవి**

**శిక్షణ కార్యక్రమం ఫలాలు విద్యార్థులకు అందాలి**

**ములుగు జిల్లా విద్యాశాఖాధికారి జి. పాణిని**

**ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్, స్టేట్ అబ్జర్వర్ సరోజినీ దేవి అన్నారు. ములుగు, వెంకటాపూర్ మండలాల రెండవ దశ శిక్షణా తరగతులను ములుగు డీఈఓ జి. పాణిని, క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డిలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని తెలిపారు. మూడు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో విద్యార్థులకు చేరేలా చూడాలని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విధిగా పాఠ్య ప్రణాళిక, వార్షిక ప్రణాళికలను సిద్ధం చేసుకొని బోధన చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన అంతిమ లక్ష్యం విద్యార్థిలో అభ్యసన అభివృద్ధిని సాధించడమేనని ఆమె పేర్కొన్నారు. డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు చదువుకుంటారని వారి అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విద్యనందించేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం గతంలో జరిగిన శిక్షణలకు భిన్నంగా ఉంటుందని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో అన్వయించుకోవాలని, వెనుకబడిని విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తొలిమెట్టు కార్యక్రమం పాఠశాల ఎలా నిర్వహణ జరుగుతుందోనని తెలుసుకొనుటకు మండల స్థాయిలో కాంప్లెక్స్ స్థాయి, జిల్లా స్థాయిలో పరిశీలకులు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తి సంవత్సరం నిర్వహించబడుతుందని, ప్రతి నెల కార్యకమం నిర్వహణపై సమావేశాలు ఉంటాయని డీఈఓ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సామల శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయాలి

**దుగ్గొండి, ఆగస్టు 3, ప్రభాతవార్త**

ఈ వర్షాకాలంలో గ్రామాల్లో పరిశుద్ధ్య పనులు చేయాలని డీఎల్‌పివో వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుదవారం పంచాయతి కార్యదర్శులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి కాపాడుకోవాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు వినోద్‌కుమార్, శివకుమార్, రాజేంద్రప్రసాద్, దిలీప్‌కుమార్, రజిని యాస్మిన్, కావ్య, రజియ, రాజు, ప్రవీణ్, సరిత ప్రదీప్, అనిల్‌లు పాల్గొన్నారు.





## వసతి గృహంలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో గుర్తించిన సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి జిల్లాలోని వసతి గృహాలలో గత మూడ, నాలుగు రోజుల పాటు ప్రత్యేకాధికారులు చేసిన తనిఖీల సందర్భంలో గమనించిన సమస్యలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 121 వసతి గృహాలు ఉండగా ప్రతి వసతి గృహంలో సుమారు 200 మందికి పైగా ఉన్న వసతి గృహాలలో గుర్తించిన సమస్యలను మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికంగా ఉండని అధికారులపై ఇకముందు చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులకు అనుకూలంగా సిబ్బంది ఉండాలని వార్డెన్ లేనిచోట మరో అధికారిని కేటాయించాలని, పూర్తిస్థాయి వార్డెన్‌కు టెండర్ ప్రకారం బాధ్యతలు ఇవ్వాలన్నారు. వసతి గృహాలలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు, సంక్షేమ శాఖాధికారులు, వసతి గృహాల ప్రత్యేకాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మానుకోటలో ప్రారంభమైన బోనాల వేడుకలు

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త:**



గత నెల ఆషాఢమాసంలో హైద్రాబాద్‌లో వివిధ ప్రాంతాలలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దానిలో భాగంగానే శ్రావణ మాసం సందర్భంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శిఖార్‌ఖాన్ గడ్డ ప్రాంతంలో ఉన్న ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఆ ప్రాంత మహిళలు పెద్ద ఎత్తున భక్తి శ్రద్ధల నడుమ మట్టి కుండలో నైవేద్యం తయారుచేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటూ పాడి పంటలు, పశువులు చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.

## మూడేళ్లు అయినా పనులు పూర్తి కాలేదు

**- సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్**

**మహబూబాబాద్, ఆగస్టు 03, ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో మూడు సంవత్సరాలు క్రితం సుమారు 2 కోట్ల రూపాయలతో రోడ్లు, సైడు కాలువలు అభివృద్ధి చేపట్టగా అయినా ఇప్పటికీ సిసి రోడ్డుతో పాటు, సైడు కాలువలు పూర్తి కాలేదని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ ఆరోపించారు. బుధవారం నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోర్టు నుండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు 2019 సం॥లో చేపట్టిన పనులు పూర్తి కాకపోవటమేమిటని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ చైర్మన్, కమీషనర్ బాధ్యత వహించి పనులను వెంటనే చేపట్టాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రవి, సాంబయ్య, యూసఫ్, యాకూబ్, నాగన్న, వేణు, రమేష్, ప్రసాద్, రవి ఉన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మేయర్

**-ముందస్తు చర్యలు వేగవంతం చేయాలి**

**-ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు**

**వరంగల్, ఆగష్టు 03, ప్రభాతవార్త**

గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు జలమయమైన ప్రాంతాల్లో బుధవారం నగర మేయర్ గుండు సుధారాణి మహానగరంలోని, సంతోష్ మాత కాలనీ, ఎన్టీఆర్ నగర్, బృందావన్ కాలనీ, సాయి నగర్, మైసయ్య బి.ఆర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. వరదనీటిలో నడుస్తూ వరద ముంపు బాధితులను పరామర్శిస్తూ సహాయక చర్యలను పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలంలో భారీ వర్షాల నేపథ్యంలో నగర వ్యాప్తంగా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, ఏఈ నేతృత్వంలో ప్రత్యేక బృందాలను నియమించి డివిజన్ల వారీగా లోతట్టు ప్రాంతాలను, వరద నీరు నిల్వ కాలనీలు, ప్రధాన రహదారులు



గుర్తించి నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అగర్తలా నుంచి వచ్చే వరద నీటి వల్ల భట్టుపల్లి, కోమటి చెరువు, దామెర చెరువు నుంచి వచ్చే నీరు బొంది వాగు నాలా ద్వారా భద్రకాళి బండ్‌కు చేరుతుందని, ఈ మధ్య ఉన్న ప్రాంతాలు భారీ వర్షాలు కురిసినపుడు వరద ముంపును ఎదుర్కొంటున్నాయని, వరద నీటి శావ్వత పరిష్కారం, కోసం ఇరిగేషన్, ఇతర అధికారుల సహకారంతో సమగ్ర ప్రణాళిక రూపొందించడం జరిగింది అన్నారు. వరద ముంపునకు గురియైన ప్రజలను మహేశ్వరీ గార్డెన్స్ పునరావాస కేంద్రానికి తరళించి భోజన వసతి కల్పించడం చేయడం జరిగిందని



తెలిపారు. డీఆర్ఎఫ్ బృందాలు ఎప్పటికప్పుడు విరిగిన చెట్లను వెంటనే తొలగించడం, వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరళించి వారికి తాత్కాలిక ఆవాసం ఏర్పాటు చేస్తున్నామన్నారు. మూడవ రైల్వే లైన్ ఏర్పాటు వల్ల ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ కుచించుకు పోయిందని, రైల్వే ట్రాక్‌కు 100 మీటర్ల దూరం వరకు ఎలాంటి అక్రమ నిర్మా ణాలు చేపట్ట రాదని, అలాంటి నిర్మాణాలను త్వర లోనే తొల గిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈ శ్రీనివాస్, డీఈ రవికిరణ్, సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, ఏఈ హబీబ్ పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాలు

**పాల్గొన్న నగర మేయర్ గుండుసుధారాణి**

**పోచమ్మమైదానం, ఆగష్టు 03, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని శ్రావణమాసంలో ప్రారంభమయ్యే పోచమ్మ బోనాల సందర్భంగా బుధవారం నుంచి పోచమ్మమైదాన్‌లో గల పోచమ్మ దేవాలయంలో శ్రావనమాస బోనాలు ప్రారంభానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థమేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి పోచమ్మ తల్లిని దర్శించుకొనిప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తొలిబోనాన్ని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలకు శ్రావణమాస బోనాల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించిన రాష్ట్రకుమ్మరుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆకారపు మోహన్, ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ, భాషకార్ల హరికృష్ణ పటేల్, ఎ. రామన్న, భాస్కర్, రామన్న, ఆనంద్, 22వ డివిజన్ ముఖ్య నాయకులు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**ఎల్కతుర్తి, ఆగష్టు 03, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో తల్లిపాల వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్స వానికిముఖ్య అతిథులుగా సీడీపీఓ స్వరూప అంగన్వాడీ సూపర్వైజర్ పద్మహాజంయ్యారు ఈ సందర్భగా వారు మాట్లాడుతూ అతిశ్రేష్టమైనవి వాటి విలువలు తెలుసుకోవాలని గర్భవతులకు బాలింతలకు తెలి యజేశారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్స్ శోభ ఉమా విజయ తిరుమల టీచర్లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ నిరంజన్ రెడ్డి ఎంపీటీసీ కడారి రాజు సెక్రటరీ తిరుపతి ఆశ వర్కర్లు పిల్లల తల్లిదండ్రులకు గర్భవతులకు బాలింతలకు అంగన్వాడీ టీచర్లు ఆశావర్కర్లు తల్లిపాల ప్రాముఖ్య గురించి వివరించి పిల్లల పెరుగుదల విషయాలపై క్షుణ్ణంగా వివరించారు.

# మళ్లీ మునిగిన శివానగర్



**-ప్రణాళిక లేకుండా అభివృద్ధి పనులు**

**45 కోట్లు వృథా**

**-బీజేపి నేత గంటా రవికుమార్ ధ్వజం**

**ఖిలావరంగల్, ఆగష్టు 03, ప్రభాతవార్త**

కొద్దిపాటి వర్షానికే శివానగర్ మళ్లీ మునిగిందని, ఇదేనా 8ఏళ్లలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి స్థానిక ప్రజా ప్రతినిధులు చెబుతున్న ప్రగతి అంటూ బీజేపి నేత గంటా రవి కుమార్ మండిపడ్డారు. 45 కోట్లతో అభివృద్ధి పేరుతో చేసిన పనులు కొత్త చిక్కులు తెచ్చి శివానగర్‌ను మరింత ముంపునకు గురిచేస్తోందన్నారు. ఖిలా వరంగల్ అగర్తచెరువు నుంచి చేపట్టిన నీటి మళ్లింపు 33,34,35 డివిజన్లకు శాపంగా మారిందన్నారు. ప్రస్తుత నాళాను కొందరు కబ్జా చేయగా వాటిని తొలగిస్తే, ఓట్లు రావని భావించి కొత్త అగర్త చెరువు నుంచి నీటిని మళ్లించే శివానగర్ పల్లవి ఆస్పత్రి నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీనీ పెరుకవాడ నాళాలకు అనుసంధానం చేశామని, ఇక ముంపు ఉండదని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గొప్పలుచెప్పుకుంటున్నారని అన్నారు. అసలు కాంటూరు సర్వే లేకుండా వరద ఉద్రితిని అంచనా వేయకుండా పెరికవాడ నాలాకు కలపడంతో నీటి ప్రవాహం పెరిగి శివానగర్‌తో పాటు పెరికవాడ పూర్తిగా మునిగే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఓట్ల రాజకీయం, అవగాహణ ప్రణాళిక లేని అధికారులు తీరు అండర్ రైల్వే గేట్ ప్రాంత వాసులకు శాశ్వత సమస్యలను తెచ్చి పెట్టారని గంటా రవికుమార్ మండిపడ్డారు. శివా నగర్ ప్రాంత వాసులు ఒక్కసారి ఆలోచించాలని, ఎలాంటి ప్రణాళిక లేని ఇలాంటి నాయకులు మనకు అవసరమా అంటూ పేర్కొన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిపై ఎమ్మెల్యే నరేందర్, కార్పోరేటర్లకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని, వారికి కేవలం ఓట్లు మాత్రమే కావాలన్నారు. మన సమస్య తీరాలంటే ఇలాంటి నాయకులకు చరమగీతం పాడాలన్నారు.

## పాపన్న స్ఫూర్తితో అమరుల యాదిలో

**-సామాజిక చైతన్య యాత్ర ప్రారంభించిన కల్లెపు వెంకటయ్య, సార వెంకటేష్ గౌడ్**

**వేలేరు, ఆగష్టు 03, ప్రభాతవార్త**

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రతి యేట జరిగే సర్వాయి పాపన్న స్ఫూర్తితో అమరులయాదిలో సామాజిక చైతన్య సభలను కేజీకేఎస్ సంఘం కార్యాలయంలో పాపన్న స్ఫూర్తితో అమరుల యాదిలో సమావేశాన్ని హన్మకొండ జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు బుర్ర సుధాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్లెపు వెంకటయ్య, జిల్లా కన్వీనర్ సారా వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు కల్లెపు వెంకటయ్య మాట్లాడుతూ నేటినుంచి 18 వరకు గ్రామ గ్రామాన సామాజిక చైతన్య యాత్రలు చేసి సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగష్టు 2 నుంచి 18వరకు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి అమరుల యాదిలో పేరుతో హన్మకొండ, వరంగల్ జిల్లా వ్యాప్తంగా యాత్రలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ యాత్ర సమావేశంలో కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి, గౌడ్, వరంగల్ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి నర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు నారాయణ గౌడ్, గంగాధర్ గౌడ్, సురుగు రాజేష్, కేజీకేఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ వార్త**

## నూతన కార్మిక కమిటీ ఎన్నిక

**-హాజరైన బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్య**

**మామునూర్, ఆగష్టు 03, ప్రభాతవార్త**

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం (బీఎన్ఆర్‌కేఎస్) హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వేముల కొండ సంపత్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ రంగాల కార్మికుల సమావేశం వనమాల కనపర్తి గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీఎన్ఆర్‌కేఎస్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్య హాజరై నూతన కార్మిక కమిటీ సమావేశం ప్రారంభించడం జరిగింది. అనంతరం బీఎన్ఆర్‌కేఎస్ కమిటీ నియమనిబంధనలకు కట్టుబడి సంఘ బలోపేతానికి కృషి చేసే పలువురు కార్మికులను గ్రామ కమిటీ అధ్యక్షునిగా పల్లెపు రమేష్; కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అద్యక్షుడు కామల్ల అయిలయ్య మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ నియమాలకు లోబడి నడుచుకోవాలని లేని యెడల చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే కార్మికులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు పొందడానికి కార్మికుల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలు పొందడానికి కార్మికుల కోసం కమిటీలు కృషి చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇంకా పొందాల్సిన కార్మిక హక్కుల కోసం పోరాటంచేయాలని కార్మికులకు ఏ కష్టం వచ్చిన కమిటీలు భాద్యత యుతంగా చేదోడు వాదోడుగా మెలగాలని తెలిపారు. బీఎన్ఆర్‌కేఎస్ సంఘం ముఖ్య ఉద్దేశం కార్మికుల సంక్షేమం, కార్మికుల బ్రతుకు బాగు కోసం ఆరాటం అని ప్రతి కార్మికునికి అర్థం అయ్యేలా సవివరంగా అయిలయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి తాటికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షులు మూల వీరు నర్సింహులు, బొంకూరి అయిలయ్య, కార్యదర్శులు కాళేశ్వరం రాజేందర్, కోశాధికారి అజిముద్దీన్, ప్రచార కార్మికులు పాల్గొన్నారు. ఈ సమావేశ అనంతరం జిల్లా అధ్యక్షులు వేములకొండ సంపత్ కమిటీ ఎన్నికకు వచ్చిన రాష్ట్ర అధ్యక్షుడు అయిలయ్యకు కమిటీకి సహకరించిన పలువురు కార్మికులకు జిల్లా కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారీ వర్షానికి అతలాకుతలం

**-ఇంట్లోకి వరద చేరి రాత్రంతా జాగారం**

**-రోడ్లన్ని అస్తవ్యస్తం మిషన్ భగీరథ పైపులు వరద పాలు**

**-నష్టాన్ని పరిశీలించిన ఎంపీడీఓ భాస్కర్**

**భీమదేవరపల్లి, ఆగష్టు 03, ప్రభాతవార్త**



భారీ వర్షానికి మండలం పరిధిలోని గ్రామాల అతలాకుతలమయ్యాయి గత రాత్రి దంచి కొట్టిన భారీ వానకు మండల పరిధిలోని చెరువులోకి వరద చేరి చెరువులన్నీ పొంగి పొర్లాయి. ముస్తాఫపూర్ గ్రామానికి చెందిన ఇల్లందుల జాన్ ఇంట్లోకి భారీ వర్షానికి భారీగా వరద నీరు బురద చేరి రాత్రంతా కుటుంబ సభ్యులు ఆ వరద నీటిలోనే జాగారం చేయాల్సి వచ్చింది. బోల్లోనిపల్లి గ్రామంలో భారీ వర్షానికి వరద నీరు పొంగిపొర్లడంతో రోడ్లన్నీ అస్తవ్యస్తంతోపాటు మిషన్ భగీరథ పైపులు కూడా పగిలి తీవ్ర నష్టం వాటిల్లిందని గ్రామ సర్పంచ్ రకాల రాజు తెలపడంతో ఎంపీడీఓ ఎల్ భాస్కర్ బొల్లంపల్లి గ్రామంతో పాటు వివిధ గ్రామాల చెరువులను అస్తవ్యస్తమైన రోడ్లు పరిశీలించారు. భారీ వర్షాన్ని కలిగి నష్టాన్ని కూలిపోయిన ఇళ్లకు నష్టపరిహారంతో ఆదుకోవాలని స్థానిక ప్రజలు ఎంపీడీఓను కోరి ఆవేదన వ్యక్తం చేశారు.






## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**జఫర్‌గడ్, ఆగస్టు3, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలను ఎమ్మెల్యే రాజయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా డైనింగ్ హాల్‌లో పిల్లలకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనం పరిశీలించి తనిఖీ చేశారు. స్టోర్ రూంలో బియ్యంను పరిశీలించిన అనంతరం పిల్లలకు వడ్డిస్తున్న అన్నం, కూరలను పరిశీలించి కార్యాలయ రికార్డులను తనిఖీచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న 960అన్నిరకాల గురుకుల పాఠశాలలో చదువుతున్న ఒక్కో విద్యార్థి మీద 1.20లక్షలు ఖర్చుపెట్టి చదివిస్తుందని, కావున పిల్లలకు నాణ్యమైన విద్య మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. విద్యార్థులపట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, జడ్పీటీసీ బేబిశ్రీనివాస్, ఎంపీపీ రడపాక సుదర్శన్, కోఆప్షన్ సభ్యులు నజీర్, మార్కెట్ డైరెక్టర్ వరుణ్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి సహకారంతో బయన్న గుడి అభివృద్ధి



**కొడకండ్ల, ఆగస్టు3, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోగల కాలభైరవస్వామి ముత్యాలమ్మ బోనాల పండుగను పురస్కరించుకుని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సభ్యులు, కొడకండ్లఎంపీటీసీ 2 అందెయాకయ్య సుమారు పదిలక్షల రూపాయల నిధుల ద్వారా సీసీరోడ్డు, గేటు, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు, డీసీసీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మార్కెట్‌చైర్మన్, సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, ఎంపీపీ ధరావత్ జ్యోతి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి.నజీర్, మండలపార్టీ ఉపాధ్యక్షులు ఆసీఫ్, హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు మసురం వెంకటనారాయణ, ఉపసర్పంచ్ బోయిని రమేష్, మండల యూత్‌నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## పాల ఉత్పత్తులను పెంచుతూ సాధికారత సాధించాలి



**జనగామ, ఆగస్టు3, ప్రభాతవార్త:** దళితబంధు పథకంతో ఆర్థికప్రగతి సాధిస్తూ పాల ఉత్పత్తులను పెంచుకోవాలని తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య జనరల్ మేనేజర్లు కె.రమేష్, ఈ.మల్లయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని హన్మకొండ రోడ్డులోని విజయ పాలశీతలీకరణ కేంద్రంలో తెలంగాణ పాడిపరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య ఆధ్వర్యంలో దళితబంధు లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పాడిపరిశ్రమ సహకార సమాఖ్య జనరల్ మేనేజర్ మల్లయ్య మాట్లాడుతూ నిరుపేదలు ప్రభుత్వం అందించిన దళితబంధు చేయూతతో ఆర్థికప్రగతి పెంచుకుంటూ సాధికారిత దిశగా కొనసాగాలన్నారు. అనంతరం తెలంగాణ పాడిపరిశ్రమ సహకార సమాఖ్య అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ శివలింగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ అవగాహన కార్యక్రమంలో మార్కెటింగ్ జనరల్ మేనేజర్ వి.మల్లికార్జున్‌రావు, మనోజ్‌కుమార్, ఈడీఎస్సీ కార్పొరేషన్ వెంకన్న, పశుసంవర్ధక శాఖ అధికారి నర్సయ్య, డిఎల్‌డిఎ వరంగల్ సిహెచ్.ప్రభాకర్‌రెడ్డి, పాల ఉత్పత్తిదారుల చైర్మన్ జె.సోమిరెడ్డి, కృష్ణాజీగూడెం పాల ఉత్పత్తిదారుల చైర్మన్ ఎస్.రమేష్, జిల్లాపాల పరిధి ఉపసంచాలకులు జి.ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా మేడస్వామి

**రఘునాథపల్లి,ఆగస్టు3, ప్రభాతవార్త:** తెరాస స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా మండలంలోని నిడిగొండ గ్రామానికిచెందిన మేడ స్వామిని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య చేతుల మీదుగా బుధవారం ఆయన స్వగృహంలో నియామకపత్రాన్ని అందించారు. నియోజకవర్గ ప్రచార కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర నాయకుడిగా పనిచేసిన తనపై టీఆర్ఎస్ పార్టీస్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఎంతో నమ్మకంతో పదవిని అప్పగించారని, తానుకూడా అంతేనమ్మకంతో పార్టీ అభివృద్ధికోసం పనిచేస్తానని తెలిపారు. ఈసందర్భంగాఎమ్మెల్యేకు, ఈపదవి రావడానికి సహకరించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఫోర్త్‌వేవ్‌పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు3, ప్రభాతవార్త:** కరోనా కేసులు పెరుగుతున్న క్రమంలో డివిజన్‌పరిధిలోని ప్రజలు కరోనా ఫోర్త్‌వేవ్‌పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో సుధీర్ తెలిపారు. డివిజన్‌కేంద్రంలోని ఎస్సీ బస్తీలోని హెల్త్‌సబ్ సెంటర్‌లో నిర్వహించిన హెల్త్‌క్యాంపును బుధవారం ఆయన తనిఖీచేశారు. అనంతరం సుధీర్ మాట్లాడుతూ ప్రజలుకరోనాపట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ప్రతీ ఒక్కరు కరోనా నిబంధనలు తూ.చ.తప్పకుండా పాటించాలన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు బూస్టర్ డోస్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులపట్ల ఏఎన్ఎంలు ఆశావర్కర్లు అప్రమత్త_ంగా ఉంటూ జ్వరాలు వచ్చిన వారికి వెంటనే ట్రీట్‌మెంట్ ఇవ్వాలని సూచనలు చేశారు. కేసుల సంఖ్యపెరిగితే వెంటనే పీహెచ్‌సీ వైద్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సాంబయ్య, ఏఎన్ఎం ప్రేమలత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



## ఆక్రమణదారులకు వత్తాసుపలుకుతున్న రెవెన్యూఅధికారులు



**లింగాలఘణపురం, ఆగస్టు3, ప్రభాతవార్త:** లింగాలఘణపురం మండలం నెల్లుట్ల, పటేల్‌గూడెం గ్రామాల రెవెన్యూ శివారులో గల ప్రభుత్వ భూమిని పలుకుబడి కలిగిన కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోగా వారికి రెవెన్యూ అధికారులు వత్తాసుపలకడం విడ్డూరంగా ఉందని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, జిల్లా నాయకులుసింగారపు రమేష్, తూటి దేవదానం, పొత్కనూరి ఉపేందర్, పల్లెర్ల లలిత అన్నారు. బుధవారం లింగాలఘణపురం తహీసల్దార్ కార్యాలయం రెవెన్యూ అధికారులను కలిసి అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. గత మూడుమాసాలుగా భూములకు సంబంధించిన వివిధ రూపాలలో మండల, రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లడం జరిగిందని, గత్యంతరం లేని పరిస్థితుల్లోనే పేదలను సమీకరించి అట్టి భూములపై ప్రత్యక్ష పోరాటం చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మొన్నటి వరు అది ప్రభుత్వ భూమిగా తెలిపే బోర్డు అక్కడ అందరికి దర్శనమిచ్చేదని, ఇప్పుడు ఏమైందో తెలియదుకానీ ప్రభుత్వ బోర్డుకాస్తా పోయి దానిస్థానంలో ప్రైవేటు వ్యక్తి ఆ భూమి తనదేనన్నట్లుగా బోర్డులు నాటారన్నారు. దీన్ని రెవెన్యూ అధికారులు చోద్యంచూస్తున్నట్లుగా ఉందని, విలువైన ప్రభుత్వ భూమిని రక్షించడంలో ఇప్పటివరకు తీసుకున్న చర్యలు శూన్యమని విమర్శించారు. పలుకుబడిన వారికి ఒకన్యాయం, పేదవారికి మరొక న్యాయమా అని వారు ఈసందర్భంగా ప్రశ్నించారు. ఇప్పటికైనా సదరు ప్రభుత్వ భూమిని రక్షించుటకై తక్షణమే అన్నిరకాల చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్‌చేశారు.

## కేంద్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు3, ప్రభాతవార్త:** వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నీరటి రవి మాదిగ డిమాండ్‌చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్‌చేస్తూ డివిజన్‌కేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్‌పీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక దీక్షలు కొనసాగుతున్నాయి. ఈసందర్భంగా బుధవారం రవితోపాటు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు తాటికొండ జ్యోతికుమార్ మాదిగ దీక్షకు సంఘీభావం తెలిపారు. మాదిగలకు, మాదిగ ఉపకులాల ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాటిచ్చి నిర్వీర్యం చేస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంద శ్రీనివాస్, చాద ఏలియ, నలిమెలనాగరాజు, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్, కుమార్, సుందర ం తదితరులు పాల్గొన్నారు.




## నిరుపేదల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

**బచ్చన్నపేట, ఆగస్టు3, ప్రభాతవార్త:** నిరుపేదల ఆపద్భాంధవుడు సీఎం కేసీఆర్ అని రైతుబంధు సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని టీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం వద్ద జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిసహకారంతో బుధవారం సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మండలంలోని బచ్చన్నపేట, లింగంపల్లి, బండనాగారం, ఇటుకాలపల్లి, కేసిరెడ్డిపల్లి గ్రామాల బాధితులకు రూ.9.50లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, తెరాస నాయకులు గిరబోయిన అంజయ్య, బావండ్ల కృష్ణంరాజు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనకయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లుకుందన మల్లేశ్,వెంకట్రెడ్డి, నర్సిరెడ్డి, రాజనర్సు, కేసిరెడ్డిపల్లి ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.షబ్బీర్ అహ్మద్ పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డిపిఓ

## యామన్‌పల్లిలో కిరాణ దుకాణ యజమానికి జరిమానా

**మహముత్తారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని యత్నారం, కేశవపూర్, యామన్‌పల్లి గ్రామాలలో బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులతో పాటు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో జరుగుతున్న శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. యామన్‌పల్లి గ్రామంలో దేవేందర్ అనే కిరాణ షాపు ముందర, పక్కన అపరిశుభ్రంగా ఉందని రూ.1000జరిమానా విధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా డిపిఓ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వ్యాధుల భారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లోని వ్యాపార కూడళ్లలో అదేవిధంగా కిరాణ దుకాణాలు ఇతరత్రా దుకాణాల వద్ద అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంటే తక్షణమే ఆదుకాణాలకు జరిమానా విధించాలని పంచాయతీ కార్యదర్శులను వారు ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో జరిమానా విధించడం జరిగిందన్నారు. కావున దుకాణాల వ్యాపారులు తమ దుకాణాల ముందర, సమీపాన పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిపిఓతో పాటు మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, లక్ష్మీ, దీపిక, శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.





## కనుకునూర్ గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు



**మహముత్తారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**

రోడ్డు పునరుద్ధరణలో భాగంగా మహముత్తారం మండలం కనుకునూర్ గ్రామానికి ఆర్టీసి భూపాలపల్లి డిపో బస్సును ప్రజా రవాణా కోసం ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు గండ్లు పడగా అట్టి రోడ్లకు మరమ్మతులు పూర్తి కావడంతో భూపాలపల్లి డిపో మేనేజర్ డిఎన్ రాజన్ ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యం కొరకు బస్సు సౌకర్యంను ఏర్పాటు చేసినట్లు సిఆర్‌సి చంద్రమౌళి తెలిపారు. ఈమేరకు కనుకునూర్ నుండి హన్మకొండకు బస్సును నడపనున్నట్లు వారు తెలిపారు. కావున బస్సు సౌకర్యాన్ని విద్యార్థులు, రైతులు, ప్రజలు సద్వినియోగన పర్చుకోవాలని సూచించారు. అదేవిధంగా భూపాలపల్లి నుండి మహముత్తారంకు బస్సు సౌకర్యంను ఏర్పాటు చేయాలని మండల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

# తల్లి పాలతో వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుంది..

## మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక... కాటారంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**

తల్లి పాలతో పిల్లలకు వ్యాధినిరోధక శక్తి లభిస్తుందని మహదేవపూర్ సిడిపిఓ ఆర్.రాధిక అన్నారు. బుధవారం కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంతకముందు తల్లిపాల విశిష్టతపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమానికి సిడిపిఓ రాధిక ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిపాలు పిల్లలకు పట్టివ్వడం వల్ల బిడ్డ ఎదుగుదలకు దోహదపడుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ పిల్లలకు తల్లిపాలు పట్టించి ఆరోగ్యవంతంగా ఉంచాలన్నారు. గర్భిణీలు, బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకొని పిల్లల ఎదుగుదలతో పాటు ఆరోగ్యవంతంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు. చిదినేపల్లి, ప్రతాపగిరి గ్రామ పంచాయతీల పరిధిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సిడిపిఓతో పాటు హెల్త్ సూపర్ వైజర్ పద్మావతి, ఎంపిటీసీలు జాడీ మహేశ్వరి-రమేష్, మహేష్ రవీందర్ రావు, వార్డు సభ్యులు కొట్టె శ్రీహరి, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.






## రోడ్లను ఊడ్చి వినూత్నరీతిలో వీఆర్ఏల నిరసన



**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**

వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం 10వ రోజుకు చేరుకుంది. కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందర చేపట్టిన వీఆర్ఏల నిరవధిక సమ్మెలో భాగంగా వినూతన్న రీతిలో వీఆర్ఏలు జాతీయ రహదారి రోడ్లను ఊడ్చి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి భవన్, అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట తప్పారని నిరసించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరుచాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర ఐకాస పిలుపు మేరకు నిరసనలను మరింత ఉధృతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ బందెల జితేందర్, జిల్లా కో-కన్వీనర్‌లు బొడ్డు సతీష్, రాసమల్ల రమాదేవి, మండల ఛైర్మన్ పట్టి లక్ష్మయ్య, కో-ఛైర్మన్ బౌతు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పప్పుల రాజేశ్వర్, కన్వీనర్ గజ్జెల సమ్మయ్య, వీఆర్ఏలు సంపత్, మల్లయ్య, బాలరాజు, పోచయ్య, షబానా, లక్ష్మి, శ్రీకల, రామలక్ష్మి, శ్రీనివాస్, రాజేషం, పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

# కాళేశ్వరాలయంలో రేపు వరలక్ష్మీ వ్రతం

**మహదేవపూర్, ఆగష్టు 3, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో(కళ్యాణ మండపం)రేపు ఉదయం 10గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ బి.సదయ్య బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించుకొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించాల్సిందిగా కోరారు.




# ప్రమాదకర బావిని పూడ్చివేపించిన అధికారులు

## 'వార్త' కథనానికి స్పందన..

**మహముత్తారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**



మహ ముత్తారం యామన్‌పల్లి గ్రామాల మధ్య గల ప్రమాద కర బావిని బుధవారం అధికారులు పూడ్చి వేపించారు. గత నెలలో ప్రమాదకరంగా బావి అనే శీర్షికన 'వార్త' దినపత్రికలో కథనాన్ని ప్రచురితమైన నేపథ్యంలో అధికారులు స్పందించి బావిని పూడ్చివేపించారు. రోడ్డుకు పక్కనే ఆనుకొని ప్రమాదకరంగా ఉండడంతో 'ప్రభాతవార్త' దృష్టి సారించి కథనాన్ని వెలువరించి సమస్యను పరిష్కారమయ్యే విధంగా చేపట్టినందుకు గాను స్థానిక ప్రజలు 'వార్త' పత్రికకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# మురికినీటి సమస్య పరిష్కారానికి భూగర్భ పైప్‌లైన్



**మహదేవపూర్, ఆగష్టు 3, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలకేంద్రంలోని ఐబి గెస్ట్‌హౌస్ ఆవరణలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన హోటల్స్, టిఫిన్ సెంటర్ల నిర్వాహణ వల్ల మురుగు నీరు వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తున్నందున, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి భూగర్భ పైపులైన్ వేసే పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ శ్రీపతి బాపు తెలిపారు. జాతీయ రహదారి కెనాల్ కాటారం రోడ్డులోకి మురికినీరు మళ్లించేందుకు, రోడ్డుకు అడ్డుగా భూగర్భంలో వేసిన పైపును గుర్తించడం జరిగిందని, ఐబి గెస్ట్‌హౌజ్ దుకాణ సముదాయం నుండి మురికి నీరు వెళ్లుటకు వేయనున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిఓ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రజినీకాంత్ రెడ్డి, నాయకులు కారెంగుల బాపురావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిరాణ దుకాణాన్ని ప్రారంభించిన సునీల్ రెడ్డి

**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దేవరాంపల్లిలో బుధవారం అరేంద శక్తి కేంద్రం ఇంచార్జ్ దామరపల్లి సతీష్‌కు చెందిన నూతన కిరాణ దుకాణాన్ని బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. ఈకార్యక్రమంలో రేగులగూడెం సర్పంచ్ దోమ రాహూల్ రెడ్డి, బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, బూత్ అధ్యక్షుడు మల్కా మధుసూదన్ రావు, మాదాసు రాజేందర్, కంకణాల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఎస్టీ హాస్టల్ నూతన భవనం నిర్మించాలి



**భూపాలపల్లి, ఆగస్టు03, ప్రభాతవార్త**
ఎస్టీ హాస్టల్‌కు నూతన భవనం ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు సోతుకు ప్రవీణ్ డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సోత్కు ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్టీ బాయ్స్ హాస్టల్ భవనం లేనందున పది సంవత్సరాల నుండి అద్దె భవనంలో కొనసాగుతుందని అన్నారు. సుమారు 100 మంది విద్యార్థులు ఉన్నప్పటికి వర్షాల కారణంగా జలమయం అయిందని అన్నారు. విద్యార్థులు పరీక్షల సమయంలో హాస్టల్‌లో ఉండలేని పరిస్థితిలో ఉన్నారని, నీరు చేరినందున వంట సైతం బయట వండి పెట్టడం జరుగుతుందని అన్నారు. వెంటనే బాయ్స్ కళాశాల హాస్టల్‌కు నూతన భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్యాతరాజు సతీష్, మెట్టు అనిల్ కిరణ్, నేరేళ్ల జోసేప్, పోతుల పవన్, వేముల శ్రీకాంత్, సాకేత్‌రెడ్డి, చందు, గణేష్, రాజు పాల్గొన్నారు.

## 10వ రోజుకు చేరిన నిరాహార దీక్ష



**భూపాలపల్లి, ఆగస్టు03, ప్రభాతవార్త**
భూపాలపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏలు చేపట్టిన నిరాహార దీక్షలు బుధవారం నాటికి 10వ రోజుకు చేరాయి. కాగా బుధవారం నిరాహారదీక్షలకు దళిత శక్తి ప్రోగ్రాం పార్టీ నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి నాయకులు కొత్తూరి రవీందర్, కండె రవి, మంగలపల్లి రాజ్‌కుమార్, దొమ్మాటి రవీందర్, ఓంకార్, తిరుపతి, ప్రభాకర్, నర్సింహా, విఆర్ఏల సంఘం నాయకులు తరాల రమేష్, మల్యాల రాజు, కల్వల శ్రీనివాస్, శ్రావణ్, రాజేష్, రజిత, గిరి, రాజయ్య పాల్గొన్నారు.

## ఆర్టీసి అధికారిణులకు సన్మానం



**నర్సంపేట, ఆగష్టు 3, ప్రభాతవార్త**
ఆర్టీసి ఉద్యోగులకు పూర్తి స్థాయిలో సహకారం అందజేసిన నర్సంపేట డిపో సహాయ మేనేజర్ బదిలీపై వెళుతున్న సందర్భంగా బుదవారం జెఏసి ఆధ్వర్యంలో సిఐ, ఎస్టిఐ సరస్వతి, కృష్ణకుమారిలపై పూలవర్షం కురపించి వినూత్నంగా ఘనంగా వీడ్కోలు పలికారు.ఆర్టీసిలో విషం వారి కష్ట సు:ఖాలలో పాలుపంచుకుంటూ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారిని శాలువాలు పుష్పగుచ్చాలు,జ్ఞాపికలు, విలువైన బహుమతులతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డీఎం బాబునాయక్, ఎంఎఫ్ అమల, డిపో జేసీ బాధ్యులు కేవై.గిరి, గొలనకొండ వేణు, టిఎస్‌సింగ్ కే.రంగయ్య తదితరులు ఉన్నారు.

## మోడీ పాలనలో ఒరిగిందేమీ లేదు

### ఈనెల 5న చలో కలెక్టరేట్

**భూపాలపల్లి, ఆగస్టు03, ప్రభాతవార్త**
ప్రదాని మోడీ పాలనలో దేశ ప్రజలకు ఒరిగిందేమీ లేదని చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించటం లేదని భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డితో కలసి మాట్లాడారు. దేశ ప్రజానికానికి ప్రధాని మోడీ చేసిందేమీ లేదని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటాయని, పెట్రోల్, డిజిల్ ధరలు పలుమార్లు పెరిగినందున పేద, మద్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం పడిందని అన్నారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇటివల కురిసిన భారీ వర్షాల మూలంగా తీవ్ర నష్టం జరిగిందని, నష్టపోయిన వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల




5న కాంగ్రేస్ పార్టీ నిర్వహించతలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు. మునుగోడు ఎంఎల్ఏ రాజగోపాల్‌రెడ్డి కన్న తల్లి లాంటి కాంగ్రేస్ పార్టీని వీడి తన ఆస్తుల పరిరక్షణ కోసం, కాంట్రాక్ట్‌ల కోసం బీజేపీలోకి వెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు తోట భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సమ్మిరెడ్డి, అంబాల శ్రీనివాస్, కూనమల్ల రాజయ్య, కంచర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు తల్లి పాలు ఎంతో శ్రేష్టం



**మహముత్తారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**
పిల్లల ఎదుగుదలకు తల్లి పాలు ఎంతో శ్రేష్టమని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. బుధవారం మహముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా బాలింతలకు, గర్భిణీలకు పిల్లలకు పౌష్టికాహారం కల్పించడం పట్ల ప్రత్యేక అవగాహన కల్పించారు. పుట్టినప్పటి నుండి తల్లి పాలు పట్టిస్తె శిశువు ఎదుగుదలకు దోహదపడాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బి.భానుమతి, సిహెచ్ స్వరూప, బి.అరుణ, జె.స్వప్న, సి.శ్యామల, ఆర్.రాధ మరియు ఆయా పద్మ తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు సునీల్ రెడ్డి పరామర్శ



**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**
మండలంలోని గంగారం గ్రామంలో ఇటీవల మరణించిన గుడిసేల లక్ష్మయ్య, తెప్పెల రాజిరెడ్డి, బొల్లం బక్కమ్మ, మారుపాక మధునయ్య కుటుంబ సభ్యులను బుధవారం బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారివెంట బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, కంకణాల మల్లారెడ్డి, లచ్చిరెడ్డి, మల్కా మధుసూదన్ రావు, మాదాసు రాజేందర్ తదితరులు ఉన్నారు.

## ఇబ్రహీంపల్లి ఉపసర్పంచ్‌పై వీగిన అవిశ్వాసం

**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**
మండలంలోని ఇబ్రహీంపల్లి ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మాణం మేరకు భూపాలపల్లి ఆర్‌డిఓ సమక్షంలో బుధవారం ఉదయం 11గంటలకు ఏర్పాటు చేసిన సమావేశానికి వార్డు సభ్యుల కోసం వేచి చూశారు. కాగా నిర్ణీత గడువు 12గంటల లోగా ఏఒక్క వార్డు సభ్యుడు కూడా హాజరు కాకపోవడంతో ఉప సర్పంచ్‌పై అవిశ్వాసం వీగి పోయినట్లుగా ఆర్‌డిఓ ప్రకటించారు. వారితో పాటు యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, యంపిఓ యం.మల్లిఖార్జున్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శేఖర్ తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చుటకు కృషి చేయాలి

### ఎ ంపిపి రెడ్డి మల్లారెడ్డి



**టేకుమట్ల(భూపాలపల్లి), ఆగస్టు 3, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న పథకాల లక్ష్యం నెరవేర్చడం కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అన్నారు. బుధవారం టేకుమట్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, అధ్యక్షతన ఎంపిడిఓ అనిత, సమక్షంలో పంచాయితీ కార్యదర్శులతో, ఈజిస్ సిబ్బందితో హరితహారం, గ్రామీణ క్రీడా ప్రాంగణంల గూర్చి ప్రత్యేక సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఎనిమిదవ విడత హరితహారంలో నర్సరీలలోని మొక్కల్ని గ్రామాలలో గుర్తించిన ప్రదేశాలలో త్వరగా నాటి లక్ష్యం పూర్తి చేయాలని తెలిపారు. గ్రామాలలో క్రీడా ప్రాంగణాల కోసం గుర్తించిన ప్రదేశాలలో త్వరగా క్రీడా సామగ్రి ఏర్పాటు చేయాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. ద్వారకపేట గ్రామంలో ట్రాన్స్ఫార్మర్, మోటర్ పంపును, రాఘవపూర్ గ్రామంలో రైతులకు వ్యవసాయ బావులకు ఉపయోగపడే ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించారు. ప్రస్తుత వర్షకాలంలో శానిటేషన్ పనులు ప్రతి రోజు క్రమం తప్పకుండా చేయాలని, ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా చేయాలని ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనిత ఎంపివో రాంప్రసాద్ రావు, రాఘవపూర్ సర్పంచ్ నందికొండ శోభారాణి మహిపాల్‌రెడ్డి, ద్వారకపేట సర్పంచ్ బుచ్చయ్య వెంకట్రావుపల్లి ఎంపిటిసి సభ్యులు తిరుమల చంద్రకళ మొగిలి, విద్యుత్ ఏఈ తారాచంద్, అర్డబ్ల్యూఎస్ ఏఈ తెరాస పార్టీ మండల నాయకులు వార్డు సభ్యులు రైతులు ఈసీ రాము, టెక్నికల్ అసిస్టెంట్ వీనిల పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఫెన్షన్‌లు రేషన్‌కార్డులు అందజేయాలి

### బిఎస్‌పి మండల కన్వీనర్ బొడ్డు రాజబాబు

**కాటారం, ఆగష్టు 3, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8ఏండ్లు గడుస్తున్నా కానీ అర్హులైన పెండింగ్‌లో ఉన్న నిరుపేదలకు అందవలసిన రేషన్ కార్డులు, వివిధ రకాల ఫెన్షన్‌లు ఇప్పటి వరకు అందించకపోవడం బాధకరమని బిఎస్‌పి మండల కన్వీనర్ బొడ్డు రాజబాబు బుధవారం ప్రకటనలో ఆరోపించారు. హుజురాబాద్ ఉప ఎన్నిక సమయంలో మాత్రం సంక్షేమ పథకాల పేరుతో ఆగమేఘాల మీద సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ప్రజలను మభ్యపెట్టడం తప్ప ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. పేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్నటువంటి అర్హులైన వారిని గుర్తించి మంజూరు చేయాలని బిఎస్‌పి తరపున డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

# సంక్షేమ పథకాల్లో రాష్ట్రం ముందంజ

### - సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి

**కురవి, ఆగస్టు 03, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒకటి రెండు తప్ప పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో దేశంలో ఎక్కడ లేనివిధంగా అమలు చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకాధికారి గడదాసు రవీందర్ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం



పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందచేస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, ఉచిత కరెంటు, పలు సంక్షేమ పథకాలు అందచేస్తుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామీణ ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. తట్టుపల్లి సర్పంచ్ రామిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కరెంటు విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మండల విద్యుత్ ఏఈ గైర్హాజరు కావడంతో సంబంధిత అధికారులు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా విద్యుత్ అధికారులు, లైన్‌మెన్లు గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తోట లాలయ్య, వెంకట్‌రెడ్డి, ఎంపీటీసి చిన్నం భాస్కర్, సర్పంచ్ నూతక్కి పద్మ, ఎంపిపి గుగులోతు పద్మావతి, మహబూబాబాద్ మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కార్యదర్శి విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## పంట సాగులో రైతులు సూచనలు పాటించాలి



**చిన్నగూడూరు, ఆగస్టు 03, ప్రభాతవార్త:**
రైతులు సాగు చేస్తున్న వివిధ రకాల పంట సాగు విధానంలో వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని మండల వ్యవసాయాధికారి బి. వీరాసింగ్ అన్నారు. బుధవారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ శివారు రైతు వెంకటయ్య సాగు చేసిన పత్తి చేనును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు నీటి నిలువ ఉన్న చోట పంట ఏపుగా మారే అవకాశం ఉంటుందని అందుకు రైతులు పంట చేన్లలో ఉన్న నీటిని ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేలా చూసుకోవాలన్నారు. వ్యవసాయాధికారులు సూచించిన మందులనే పంట చేన్లకు పిచికారి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ, ఎమ్మెల్యే

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన నర్సింహుల పేట ఉమ్మడి మండలం సింగిల్ విండో చైర్మన్ దాట్ల రాము దంపతుల కుమార్తె పెళ్లి వేడుకలకు ఎంపీ మాలోతు కవిత, ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, కుడితి మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, మండలాధ్యక్షులు ఓలాద్రి ఉమ, పాల్గొన్నారు.

## ప్లాంటేషన్‌ను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్

**కురవి, ఆగస్టు 03, ప్రభాతవార్త:**



పెద్ద తండ, కొత్తూరు జి గ్రామాలలో మల్లీలేయర్ ప్లాంటేషన్‌ను జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. బుధవారం కంబాలపల్లి, సికందరాబాద్ తండాలలో జరుగుతున్న మల్లీలేయర్ ప్లాంటేషన్ పనులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కమొక్కకు గ్యాప్ లేకుండా ఉండి అవి ఏపుగా ఎదిగే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా నాటిన మొక్క చనిపోతే ఆ స్థానంలో మరొక మొక్కను నాటలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో విజయలక్ష్మి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తి దారుల సమస్యలను పరిష్కరించాలి

### - టీఆర్‌విఎస్ అధ్యక్షులు సోమయ్య

**తొర్రూరు, ఆగస్టు 03, ప్రభాతవార్త:**
రజక వృత్తి దారుల సమస్యల పట్ల అహర్నిశలు కృషి చేస్తానని సంఘం అధ్యక్షులు నిమ్మల సోమయ్య అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇవ్వాలన్నారు. అదేవిధంగా 50 సం॥లు పైబడిన రజక వృత్తిదారునికి పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏ సేవలు రెవెన్యూ శాఖలో కీలకం


**మరిపెడ, ఆగస్టు 03, ప్రభాతవార్త:**



రెవెన్యూ శాఖకు ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ వీఆర్‌ఏలు ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని టిపిఆర్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్‌ఏలు చేస్తున్న 10వ రోజు శాంతియుత కార్యక్రమానికి పూర్తి మద్దతు తెలిపి సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏలు సమ్మె చేయడంతో రెవెన్యూ శాఖలో ప్రజలకు చేసే సేవలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అందరూ ఒక్కటై జెఏసిగా ఏర్పడి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలిచ్చే పరిస్థితి లేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్ చెప్పినట్లు వీఆర్‌ఏలకు పేస్కేలు అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండలాధ్యక్షులు హుస్సేన్, సుధాకర్, నాగయ్య, దిలీప్, వినయ్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

**మరిపెడ, ఆగస్టు 03, ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ మణి ఇద్దయ్య అధికారులను కోరారు. బుధవారం అబ్బాయి పాలెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సర్పంచ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను, విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. పాఠశాల పనితీరు పట్ల అసహనం వ్యక్తం చేసి స్థానిక ఎంఈవో కార్యాలయంలో పాఠశాల పనితీరుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల చదువు పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ చూపకపోవడంతో పిల్లలకు చదువు రావడం లేదన్నారు. ఉపాధ్యాయులు నిర్లక్ష్యపు సమాధానం చెపుతూ విధుల పట్ల అలసత్వం వహించడంతో శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా జిల్లా విద్యాశాఖాధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**మరిపెడ, ఆగస్టు 03, ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వసతి గృహాల్లో నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేకాధికారి సుధాకర్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని మిని గురుకులం పాఠశాలను, వసతి గృహంలోని త్రాగునీరు, మరుగుదొడ్లు, వంటశాలను, బియ్యం నిల్వలను, కూరగాయల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, పిల్లలకు నాణ్యమైన వేడి భోజనం వడ్డించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**కేసముద్రం, ఆగస్టు 03, ప్రభాతవార్త:**
విద్యార్థులు తమ యొక్క జీవితం విలువలను తెలుసుకోవాలని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంలో భాగంగా కల్వలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు భూక్యా శోభన్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామ నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులకు జీవితం యొక్క విలువ మరియు ప్రపంచం మొత్తం గుర్తింపబడే విధమైన లక్ష్యముండాలని, తల్లిదండ్రుల మరియు గురువుల గొప్పదనం గురించి ఆటపాటలతో వివరించాలి. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సంపత్ కుమార్, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో విలీనం చేయండి




**కేసముద్రం, ఆగస్టు 03, ప్రభాతవార్త:**
మండలంలోని కోమటిపల్లి శివారు మూలస్థంభం క్రాస్ రోడ్డు వద్ద మూడు ప్రాంతాల గిరిజనులు బుధవారం రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ క్రాస్ రోడ్డు పరిధిలోని రోడ్డు మీద తండా, కోకియా తండ, మూలస్థంభం తండాలను నూతన గ్రామ పంచాయితీలుగా ఏర్పాటుచేయాలని డిమాండు చేశారు. అలాగే కోమటపల్లి గ్రామ పంచాయితీకి తండాలు దూరంగా ఉండడంతో ఎలాంటి అభివృద్ధికి నోచుకోవటం లేదని, మూడు తండాల్లో కలిపి సుమారు 700 మంది జనాభా ఉన్నందున తండాలను నూతన గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయన్నారు. నూతనంగా మండలంగా ఏర్పాటైన ఇనుగర్తి మండలంలో ఈ గ్రామ పంచాయితీలను కలపాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ ఈర్యా నాయక్, భద్రమ్య, సారమ్మ, రాజు, భద్రు, పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**కేసముద్రం, ఆగస్టు 03, ప్రభాతవార్త:**



మండలంలోని ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డా॥ అనిల్ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు తాగించాలని తద్వారా పిల్లలు ఆరోగ్యంగా, ధృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కవిత, హరిత, కళావతి, పద్మ, లక్ష్మి, సుజాత, పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును వేరేచోటకు మార్చాలి

**దంతాలపల్లి, ఆగస్టు 03, ప్రభాతవార్త:**
ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి



మార్చాలని బిజెపి నాయకులు అన్నారు. ఎంపీడీవో, తహశీల్దారు కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందచేశారు. దంతాలపల్లి గ్రామానికి డంపింగ్ యార్డు దగ్గరలో ఉండడం వలన దుర్వాసన గ్రామానికి వస్తుందని, ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి మురళి, వెంకన్న, యాకన్న, ప్రవీణ్, కొండా సాయి, సోమన్న, సంపత్, సందీప్, తదితరులు ఉన్నారు.

## తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానం : మంత్రి ఎర్రబెల్లి



పెద్దవంగర,ఆగష్టు 03, ప్రభాతవార్త

తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి,గ్రామీణ మంచినీటి సరఫరాశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవ వేడుకల్లో యంపిపి ఈదురు రాజేశ్వరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.తల్లి పాలు బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందన్నారు.బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు ఇవ్వాలని చెప్పారు.ఆరు నెలల పాటు తల్లి పాలు మాత్రమే బిడ్డకు ఇవ్వాలన్నారు.కొందరు డబ్బ పాలు ఇచ్చేందుకు ప్రాధాన్యమిస్తున్నారని, దాని వల్ల బిడ్డకు ప్రయోజనం ఉండదని, తల్లి పాలు ముద్దు,డబ్బ పాలు వద్దు అనే ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లారన్నారు.తల్లి పాలు వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో ఆవగాహన పెంచేలా కార్యక్రమాలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడ బిడ్డల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు.ఆడబిడ్డల పెళ్లిళ్ల కోసం కళ్యాణలక్ష్మి పథకం,ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పువల్ల పైసా ఖర్చు లేదు.పైగా కేసీఆర్ కిట్,అమ్మఒడి వాహనం లాంటి పథకాలు ఎన్నో ప్రవేశపెట్టారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మిరామచంద్రయ్య శర్మ,జడ్పీటీసి శ్రీరాం జ్యోతిర్మాయి,ఎంపిటిసి శ్రీనివాస్,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ,సిడిపివో.మండల ప్రత్యేక ఆధికారి సయ్యద్ ఖుర్షిద్,ఎంపిడివో వెణుగోపాల్‌రెడ్డి,అంగాన్‌వాడి సూపర్‌వైజర్ కవిత,అంగాన్వాడి ఉపాధ్యాయులు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.అనంతరం నేహ్రూనాయక్ తల్లి మారోని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# తొర్రూరు వార్త

## ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం



పెద్దవంగర,ఆగష్టు 03,ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరగూడేం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రామాలయ ఆలయంలో సర్పంచ్ దుంపల జమునసమ్మయ్య ఆధ్వర్యంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని కనుల పండగగా నిర్వహించారు.ఈ మేరకు బుధవారం ఉదయం నుండి సేవకాలం, అలంకారణ, ఆరగింపు, తీర్థప్రసాద వితరణ, యంత్ర ప్రతిష్ట,తదితర పూజా కార్యక్రమాలు చేశారు.అనంతరం వేద పారాయణాల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వచ్చి ప్రత్యేక పూజలో పాల్గొని మాట్లాడారు.గ్రామంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు రావడం అధృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు శుభకాంక్షాలు తెలిపారు.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అకాంక్షించారు.ఆ దేవుడి కృపా కటక్షాలు అందరిపైనా ఉండాలని,సీయం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని,భవిష్యత్తులో సీయం కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ బంగారుమాయం కావాలని,కేసీఆర్ కుంటుంబం చల్లగా ఉండాలని దేవుడిని కోరానన్నారు.అనంతరం మంత్రికి పూజారులు శాలువాతో సత్కరించి, ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యంపిపి ఈదురు రాజేశ్వరీఐలయ్య, జడ్పీటీసీ శ్రీరాం జ్యోతిర్మాయిసుధీర్‌బాబు,వైస్ యంపిపి కల్పనరాజు యాదవ్, ఎంపిటిసి శ్రీనివాస్, నాయకులు రఘు, వెంకన్న, యాకయ్య, వెణు , గ్రామస్థులు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి




పెద్దవంగర,ఆగష్టు 03,ప్రభాతవార్త

విఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు చిక్కాల సతీష్ అన్నారు.బుధవారం మండల విఆర్ఏల దీక్షా శిబిరానికి ఆ సంఘ నాయకులు సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి విఆర్ఏలకు పేస్కేలు అమలు చేస్తామని హామి ఇచ్చి అమలు చేయకపోవడం భాదకారమన్నారు.ఎన్ని అటంకాలు ఎదురైన విఆర్ఏలు ఐక్యంగా పోరాడి సమస్యలను సాధించుకోవాలన్నారు.పోరాటల ద్వారానే సమస్యలు పరిష్కరమవుతాయన్నారు.అంతకుముందు విఆర్ఏలు తహాశీల్దార్ కార్యాలయం ఎదుట చీపురు కట్టలతో వాకిలి ఊకి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ జిల్లా ఉపాధ్యాక్షడు సోమారపు ఐలయ్య,విఆర్ఏలు తదితరులు పాల్గోన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



నెల్లికుదురు, ఆగష్టు 3,ప్రభాతవార్త

ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాద్యక్షులు ఎండి సైదుల్‌పాష అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాలలో నిర్వహిస్తున్న తొలిమెట్టు శిక్షణా కేంద్రంలో ఉపాధ్యాయులతో కలిసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యాసంవత్సరం ప్రారంబమై రెండు మాసాలు గడుస్తున్నప్పటికి నేటివరకు పాఠ్యపుస్తకాలు,యూనిఫాంలు అందకకోపడం సరికాదన్నారు. తొలిమెట్టు శిక్షణ కేంద్రంలో కనీస సదుపాయాలు కల్పించాలని, ప్రమోషన్లు చేపట్టి బదిలీలకు అవకాశం కల్పించాలని సంఘం మండల అధ్యక్షులు సంగ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయ్‌కిరణ్, రాజు, సమ్మరాజు, సురేష్ రెడ్డి, సంపత్ రెడ్డి, కుమారస్వామి, రాణి, సంద్యారాణి, యాకేందర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



నర్సింహులపేట, ఆగష్టు 3,ప్రభాతవార్త

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిడ్పి సిఈఓ నర్మధ సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి టర్పెంట్ ఆయిల్‌త్రాగి అస్వస్థకు గురికావడంతో అచిన్నారి ఇంటికి వెళ్ళి పరామర్శించిన అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించిన అనంతరం ఆమే మాట్లాడుతూ చిన్న పిల్లల విషయంలె పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి,సర్పంచ్ యాదలక్ష్మి,అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటి కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది

పాలకుర్తి, ఆగస్టు3, ప్రభాతవార్త:

ప్రతీ ఒక్కరు మొక్కలను నాటి వాటిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని లయన్స్‌క్లబ్ జోన్‌చైర్మన్ రాఘవరావు అన్నారు. బుధవారం లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జాన్‌బన్నీ జన్మదినం సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆప్ పాలకుర్తి ఆధ్వర్యంలో వంద పండ్లమొక్కలు, గిరకతాళ్లు, మునిగచెట్లు, వేపచెట్లు నాటారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శీల చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి చిదురాల మహేందర్, జోన్ మాజీ చైర్మన్ జైపాల్‌రావు, క్లబ్ సభ్యులుఎండి.అబ్బాస్ అలీ, తాళ్లపల్లి ఉప్పలయ్య, గజ్జి సంతోష్; పి.రమాదేవి, యాకస్వామి పాల్గొన్నారు.

## పల్లెప్రగతితోనే సుందరంగా గ్రామాలు : రెడ్యానాయక్



నర్సింహులపేట, ఆగష్టు 3,ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప్రగతితోనే గ్రామాలు అతి సుందరంగా తీర్చిదిద్దబడుతున్నాయని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు.బుధవారం మండల పరిషత్ కార్యాయలంలో ఎంపిపి టేకుల సుశీల యాదగిరిరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మొదటగా దంతాలపెల్లి డాక్టర్ వేదకిరణ్ మాట్లాడుతూ... కోవిడ్ నియంత్రణలో బాగంగా బూస్టర్‌డోస్ తీసుకొనివారు తప్పనిసరిగ్గా తీసుకోవాలన్నారు. అక్కడక్కడ కోవిడ్ పాజిటివ్ కేసులున్నా నియంత్రణలో ఉన్నాయన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఎచ్ఎం శ్రీలత మాట్లాడుతూ... మండలంలోని మొత్తం 48పాఠశాలల్లో 17పాఠశాలలు మాత్రం మన ఊరు-మనబడి ప్రణాళికలో ఎంపికై నిధులు మంజూరి అయ్యాయని, పనులు జరుగుతున్నట్లు తెలిపారు.నీటిపారుదల శాఖ డిఈ రాజకుమార్ మాట్లాడుతూ...ప్రస్తుతం కురిసిన వర్షాలకు మండలంలోని చెరువులన్నీ నీటితో నిండి,మత్తడ్లు పోస్తున్నాయని,మండల కేంద్రంలో ఉన్న బందం చెరువుకు ప్రమాధం పొ ంచి ఉండటంతో మత్తడిరాళ్ళను తొలగించినట్లు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది సర్పంచ్‌లు జోక్యం చేసుకుని చెరువుల తూములకు మరమత్తులు చేయాలని తెలిపారు.ఇలా పలుశాఖల అధికారులు మాట్లాడిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు-మనబడి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసి భూక్య సంగీత, ఎంపిడిఓ సత్యనారాయణరెడ్డి, తహశీల్దార్ విజయ్‌కుమార్,పంచాయతీ అధికారి సోంలాల్, వివిద శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన తెలంగాణ ఆల్‌యూనివర్శిటీ విద్యార్థి జేఏసీ నేతలు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 3, ప్రభాతవార్త:

తెలంగాణ ఏర్పడి ఎనిమిదేళ్లు అవుతున్నా విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణలో 11యూనివర్శిటీలలో ఉన్న సమస్యలను, బాసర ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు గత కొంతకాలంగా వారి సమస్యలపై ఎన్ని నిరసనలు చేసినా పట్టించుకోని ప్రభుత్వ వైఫల్యాల మీద రాజ్‌భవన్‌లోని గవర్నర్‌ను కలవడం జరిగిందని, ఈసందర్భంగా సమస్యలపై వినతిపత్రం అందచేసినట్లు విద్యార్థి జేఏసీ నేతలు తెలిపారు. విద్యార్థి జేఏసీ నాయకులు ఇచ్చిన వినతిపత్రం పట్లస్పందించిన గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్రంలో ప్రతి యూనివర్శిటిని సందర్శించి విద్యార్థుల సమస్యల పరిష్కారనికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. బాసర ఐఐటీ విద్యార్థి కలుషిత ఆహారం తినడం వల్ల మృతిచెందిన సంజయ్‌కిరణ్ కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. గంటన్నరపాటు విద్యార్థుల సమస్యలపై చర్చించిన గవర్నర్‌కు విద్యార్థి జేఏసీ నేతలు కృతజ్ఞతలుతెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నేతలు కేయూ, నిట్ వరంగల్ ఇట్టబోయిన తిరుపతి, మేడ రంజిత్‌కుమార్, వినోద్ లోక్‌నాయక్, బాలాజీ చౌహాన్, రిదీశ్‌రామ్, మహేష్, ఉస్మానియా యూనివర్శిటీకి చెందిన జతంగి మహేష్, బర్లమల్లేశ్, సంతోష్, సుమన్, కార్తిక్, తెలంగాణ యూనివర్శిటికి చెందిన శేఖర్‌రెడ్డి, మిథున్‌రాజ్, ప్రభాకర్, సుందీప్, రాజ్‌కుమార్, మహాత్మాగాంధీ యూనివర్శిటీకి చెందిన నాగరాజు, విజేందర్, కర్ణాకర్‌రెడ్డి శ్రీనాథ్ పాల్గొన్నారు.



# రోడ్లు ఊడ్చి విఆర్ఎల నిరసన

*గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త*

తమ డిమాండ్ల పరిష్కారం కొరకు మండలంలో విఆర్ఎలు చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి పదవ రోజుకు చేరుకున్నాయి. సిఎం కెసిఆర్ నిండు అసెంబ్లీలో విఆర్ఎలకు పేస్కేలు వర్తింపజేస్తామని ఇచ్చిన హామీతో పాటు మరికొన్ని హామీలకు చెందిన జిఓలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు నిరహారదీక్షలు కొనసాగిస్తున్నారు. ఒకవైపు దీక్షలు కొనసాగిస్తూనే మరోవైపు రోజుకోక తీరున తమ నిరసనలను వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం విఆర్ఎలు ఎన్‌హెచ్‌పై చీపుర్లతో ఊడ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విఆర్ఎల జెఎసి జిల్లా కోకన్వీనర్ దారావత్ జుంకీలాల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విఆర్ఎలు పదిరోజులుగా సమ్మె కొనసాగిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించేంతవరకు ఆందోళన కార్యక్రమాలు విరమించేది లేదని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎల మండల జెఎసి నాయకులతో పాటు పలువురు విఆర్ఎలు పాల్గొన్నారు.

**కరోనా పరీక్షలు...**

పది రోజులుగా సమ్మెలో పాల్గొంటూ శిబిరంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తున్న విఆర్ఎలకు బుధవారం కోవిడ్ టెస్టులు నిర్వహించారు. తహసిల్దార్ అశోక్‌కుమార్ సూచన మేరకు అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఈ కోవిడ్ టెస్టులు నిర్వహించారు. దీక్షా శిబిరం వద్ద మొత్తం 30 మంది విఆర్ఎలకు ఆర్ఎటి లు నిర్వహించగా అందరికీ నెగిటివ్‌గా వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి సాయినాధ్, హెచ్ఇ లోక్య తదితరులు పాల్గొన్నారు.



## ఐటిడిఎ ద్వారా నిత్యావసర సరుకుల అందజేత

*గంగారం, ఆగస్టు 3, ప్రభాతవార్త*

గంగారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 125 కుటుంబాల వారికి ఐటిడిఎ ద్వారా నిత్యావసర సరుకులు అందజేసినట్లు ఐటిడిఎ జిల్లా పెసా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ తెలిపారు. భారీ వర్షాల కారణంగా వరద ముంపుకు గురైన ఆదివాసీ గిరిజన కుటుంబాలకు వీటిని అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని రామవరం, పూనుగొండ్ల గ్రామాలలో 71 కుటుంబాలకు, మర్రిగూడెం, అందుగులగూడెం, పులసంవారిగుంపు, మహదేవునిగూడెంలో 54 కుటుంబాలకు పంచదార, టి పొడి, బిస్కెట్లు, సబ్బులు, మంచినూనె, ఉప్మారవ్వ, పసుపు, కారం, ఉప్పు తది తరాలతో కూడిన కిట్లు అందజేయడం జరిగిందన్నారు. బుధవారం నిర్వహించిన ఈ సరుకుల పంపిణి కార్యక్రమంలో ప్రభాకర్‌తో పాటు చిరుధాన్యాల కోఆర్డినేటర్ దబ్బగట్ల సుమన్, ఐటిడిఎ సిబ్బంది ఊక కిరణ్, పెసా మొబలైజర్లు పెనక లక్ష్మీనారాయణ, సువర్ణపాక నర్సయ్య పాల్గొన్నారు.



## విద్యాసంస్థలలో కోవిడ్ కలకలం

*గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త*

మండలంలోని గిరిజన ఆశ్రమపాఠశాలలు, గురుకులాల్లో విద్యార్థులు పలువురు కోవిడ్ బారిన పడ్డారు. మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నతపాఠశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కోవిడ్ టెస్టుల్లో మొదటిరోజు ముగ్గురికి, బుధవారం మరో ముగ్గురికి పాజిటివ్ వచ్చినట్లు పిహెచ్‌సి వైద్యాధికారులు తెలిపారు. దామరవంచ గిరిజన గురుకులంలో బుధవారం 50 మంది విద్యార్థులకు టెస్టులు చేయగా ఒకరికి పాజిటివ్‌గా గుర్తించినట్లు తెలిపారు. స్థానిక సిహెచ్‌సిలో బుధవారం చంద్రుగూడెం ఎహెచ్ఎస్ బాలికలకు 8 మందికి కోవిడ్ టెస్టులు నిర్వహించగా ఇద్దరికి పాజిటివ్‌గా గుర్తించినట్లు తెలిపారు. అయితే వీరందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని, వీరిని ఆయా పాఠశాలల్లో ఐసోలేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అందరు పిల్లలతో పాటు ఉపాధ్యాయులు, ప్రజలు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారులు సూచించారు.



## రాష్ట్రస్థాయి జావలెన్‌త్రోకు తీగలవేణి విద్యార్థులు

*గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు జావలిన్‌త్రో క్రీడలో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్‌ఎం భిక్షపతి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో అండర్-16, అండర్ -14 విభాగాలలో పాల్గొన్న బి.భూమిక, జి.సంగీత, బి.ప్రశాంత్, బి.సాగర్, బి.రవీందర్, పి.సుస్మితలు తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈమేరకు బుధవారం తీగలవేణి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## కేజీబీవి పాఠశాలకు కంప్యూటర్,ప్రింటర్ బహుకరణ

*ఐనవోలు,ఆగస్టు03,ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలకు ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్‌రావు కంప్యూటర్,ప్రింటర్‌లను బహుకరించారు.బుధవారం పాఠశాలస్పెషల్ ఆఫీసర్ కోటగిరి సునీతకు ఎంపీపీ మార్నేని మధుమతి కంప్యూటర్,ప్రింటర్‌ను అందజేశారు.పాఠశాలకు ఉపయోగకరంగా ఉంటుందని ఉద్దేశంతో కంప్యూటర్ ప్రింటర్‌ని అందించిన ఎంపీపీకి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కోటగిరి సునీత,ఉపాధ్యాయురాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లన్న ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సంపత్‌కుమార్,ఉపాధ్యాయురాలు,విద్యార్థినీలు పాల్గొన్నారు.






## నిధుల వివరాలు వెల్లడించాలి

*గూడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త*

మండలంలోని మ ర్రిమిట్ట గ్రామపంచాయతికి గత మూడు సంవత్సరాలుగా విడుదలైన ప్రభుత్వ గ్రాంటుల వివరాలు వెల్లడించాలని బుధవారం ఆ గ్రామపంచాయతి కార్యదర్శికి సమచారహక్కు చట్టం కింద వినతిపత్రం అందజేసినట్లు బిజెపి గిరిజనమోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు తెలిపారు. మర్రిమిట్ట కొత్తగా గ్రామపంచాయతి ఏర్పాటైన నాటి నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ది పనుల వివరాలను సంవత్సరాల వారీగా అందజేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార ్యక్రమంలో చెల్పూరి రాజు, సుధాకర్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో డైట్ మెనూ చార్జీలు పెంచాలి

**-కలెక్టర్‌కు ఎన్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతీపత్రం అందజేత**

**-ఎన్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్**

*ఖిలావరంగల్, ఆగష్టు 03, ప్రభాతవార్త*

భారత విద్యార్ ఫెడరేష్ ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో బుధవారం వరంల్ జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలో సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాలలోని సమస్యలను పరిష్కరించడం జరిగిందనానరు. ఈ కార్యక్రమంలో భాగంగా గురుకుల పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం ఇవవ్వడం జరిగిందన్నారు. ఉర్సు గుట్ట వద్ద ఉన్న మహాత్మజ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి ఉండడానికి షెల్డర్ లేకపోవడంతో వారు రోడ్లపైనే ఉండే పరిస్థితి అలాగే ఆటస్థలం లేక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారు. దేశంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీబీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది ప్రైవేటుకు ధీటుగా వారిని ప్రోత్సహిస్తున్నాం అద్భుతమైన ఫలితాలను సాధిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాట అంటే గురుకుల పాఠశాలలో ఎక్కువగాచేరేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు.



గురుకులాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చున్న సదుద్దేశంతో ప్రభుత్వం గురుకుల పాఠశాలలో నాణ్యమైన పౌష్టికాహారం అందించడం లేదన్నారు. ఇప్పటికీ 2017 నాటి చార్జీలు అమలు చేస్తున్నారని అయితే నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగినందున అందుకు అనుగుణంగా విద్యార్థుల డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. 30% ఖాలీగా ఉన్న ఉపాద్యాయ పోస్టులు ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని అలాగే అద్దెభవనాల్లో అసౌకర్యాలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీటిని పరిష్కరించకుండా నాణ్యమైన విద్యను అందించడం సాధ్యం కాదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్షులు చుక్క ప్రశాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎప్ఐ నాయకులు రమేష్ రాజేష్ కార్తీక్ మానస సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి కురిసిన భారీ వర్షానికి 21వ డివిజన్ పలు కాలనీలు జలమయం

*కాశిబుగ్గ, ఆగష్టు 03, ప్రభాతవార్త*

మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు ఎల్బీనగర్, రహమత్ పుర, లోతుకుంట ప్రాంతాల్లోని ఇళ్లకు వరద నీరు చేరుకుంది. సందీప్ అని వ్యక్తి యొక్క ఇల్లు నేల కూలింది. ఈ సమాచారం తెలుసుకున్న స్థానిక కార్పోరేటర్ ఎండీ పుర్కాన్ కార్యకర్తలతో కలిసి వెళ్లి పరిశీలించారు. అర్థరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు శానిటేషన్ సిబ్బందితో పాటు ఇతర వర్కర్లచే నీటిని బయటకి పంపించి వరద నీరు లేకుండా చేశారు. అలాగే కూలిన ఇంటి ప్రాంతాన్ని పరిశీలించి బాధితునికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ద్వారా సహాయం చేయిస్తానని కార్పోరేటర్ హామీ ఇచ్చారు. కాలనీల్లో కార్పోరేటర్ తిరుగుతూ డివిజన్ ప్రజలకు మనోధైర్యం నింపుతూ సేవలందిచారు.

# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



పాలకుర్తి, ఆగస్టు3, ప్రభాతవార్త: పిల్లలు ఆరోగ్యంగా ఉండటానికి పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆగస్టు 1నుంచి 7వరకు వారం రోజులపాటు నిర్వహించే తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కొడకండ్లసెక్టార్‌లోని అంగన్‌వాడీ కార్యకర్తలకు చీరలు పంపిణీ చేసి ఎదుగుదల లేని పిల్లలకు పౌష్టికాహారం బ్యాగులను మంత్రి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలకు వేతనాలు పెంచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదల కోసం పౌష్టికాహారం అందించాలన్నారు. అనంతరం మండలంలోని దర్దెపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ఎంపీడీవో అశోక్‌కుమార్, సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**- జఫర్‌గఢ్‌లో..:**

మండలంలోని కూనూరు గ్రామంలో మహిళ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో గంటలోపు బిడ్డలకు తల్లిపాలు ఇవ్వాలని తల్లులకు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. పిల్లలకు ముర్రు పాలు ఇవ్వడం ద్వారా ఎంతో ఇమ్యునిటి పెరుగుతుందని అన్నారు. అనంతరం న్యూట్రిషన్ కిట్టును అందించారు. కార్యక్రమంలోసర్పంచ్ ఇల్లందుల కుమార్, ఎంపీటీసీ సంధ్య శ్రీనివాస్, సీడీపీవో ఫ్లోరెన్స్, సూపర్‌వైజర్ పుణ్యవతి, అంగన్‌వాడి టీచర్ సుందరి,సంధ్యారాణి,రజిత పాల్గొన్నారు.




## జాతీయ సమైక్యతను చాటి చెప్పాలి

**- జిల్లా కలెక్టర్ కె. శశాంక**

ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జాతీయ సమైక్యతను చాటి చెప్పే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ బ్యానర్‌ను ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం॥లు అవుతున్న సందర్భంగా ప్రధాని పిలుపు మేరకు నిర్వహించే ఆజాదీకా అమృత్ మహోత్సవ్ జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ బ్యానర్‌ను ఆవిష్కరించారన్నారు. దేశ పౌరుడు దేశ గౌరవాన్ని జాతీయ సమైక్యతను కాపాడుతూ ప్రపంచ శాంతి కొరకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా॥ పరికిపండ్ల అశోక్, వాసుదేవ్, అనిల్, ఖాజాబీ, శ్రీనివాస్ ఉన్నారు.

## ప్రభుత్వ వైద్యులు నిబంధనలు పాటించాలి

**- హన్మకొండ డిఎంహెచ్‌వో బి. సాంబశివరావు**

ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ: ప్రతి వైద్యుడు పిఎన్‌డిటి చట్టం, ఎంటిపి చట్టం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, పాటించకపోతే చర్యలు తప్పవని హన్మకొండ డిఎంహెచ్‌వో బి. సాంబశివరావు అన్నారు. బుధవారం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన పిఎన్‌డిటి జిల్లా అడ్వైజరీ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. పిఎన్‌డిటికి సంబంధించి అనుమతి రెన్యువల్, వైద్యుల మార్పులు, చేర్పులు చిరునామాల మార్పు, స్కానింగ్ మిషన్ మార్చడం, కొత్తగా కొనుగోలు చేయడం అన్ని ఆన్‌లైన్‌లోనే ధరఖాస్తులు సమర్పించాలన్నారు. ఏవైద్యునికైతే అనుమతి ఇవ్వడం జరుగుతుందో వారే స్కానింగ్ నిర్వహించాలన్నారు. స్కానింగ్ చేసిన ప్రతి గర్భిణీ స్త్రీకి సంబంధించిన వివరాలను నమోదు చేసి రికార్డులను మూడు సంవత్సరాలు భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో ఎండీ యాకూబ్ పాషా, వైద్యులు పద్మ, నిరంజని దేవి, కళ్యాణి, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి జావెలిన్ త్రో పోటీలకు ఎంపికలు

మహబూబాబాద్, ఆగస్టు 03, ప్రభాతవార్త: జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 50 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. నాగమణి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి జావెలిన్ త్రో పోటీలకు విద్యార్థులను ఎంపిక చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 7న వరంగల్ జిల్లాలోని హన్మకొండలో జరుగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, వీరభద్రం, శివకుమార్, సింధువర్మ, తదితరులు ఉన్నారు.

## మండలం కోసం రోడ్డెక్కిన యువజనులు



**ఎనిమిదో రోజుకు చేరిన దీక్ష**
**యూత్ నాయకుల మద్దతు**
**గ్రామ కూడలిలో మానవహారం**

ములుగు, ఆగస్టు 3, ప్రభాతవార్త : మల్లంపల్లి మండల సాధన కోసం సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షా శిబిరం 8వ రోజుకు చేరింది. మండలం కావాలని యూత్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి మానవహారంతో సంఘీభావం పలికారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు సిద్దార్థ మాట్లాడుతూ మండలం అయ్యేంత వరకు సబ్బండ వర్గాలు కలిపి పోరాడుతామని, చేయి చేయి కలుపుకొని పోరాడతామని తెలిపారు. మా ప్రాణాలు పోయిన ఫరవా లేదు కాని మండలం అయ్యేంత వరకు వెనక్కి తగ్గేది లేదని ఆయన అన్నారు. యూత్ నాయకుడు చంద సందీప్ మాట్లాడుతూ మల్లంపల్లి మండలం ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరారి శ్యాం, ఎమ్డీ. ఫరూక్, కార్తీక్, గణేశ్, నరేష్, బ్రహ్మచారి, చంద రాము, సతీష్, అనిల్ రెడ్డి, రాజు, సంపత్,

**బిజెపి సంఘీభావం...**

మల ంపల్లి మండలం ఏర్పాటు విషయానికి గాను గత ఎనిమిది రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు బిజెపి పాలసీ అధ్యక్షులు రాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బిక్షపతి, లక్‌పత్, రామకృష్ణ, హరీష్‌లు తమ మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మండల సాధనకు కృషి చేస్తామని అన్నారు.

## రక్తదానం చేసి తలసేమియా వ్యాధి గ్రస్తులను ఆదుకోండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి**



వరంగల్ క్రైం, ఆగస్టు 03, ప్రభాతవార్త: ప్రజలు స్వచ్ఛంద రక్తదానం చేసి థలసీమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్‌జోషి పిలుపునిచ్చారు. థలసీమియా వ్యాధితో బాధపడుతున్న బాధితులకోసం రెడ్ క్రాస్ పిలుపునందుకొని వరంగల్ డివిజనల్ పోలీసుల ఆధ్వర్యంలో శివానగర్‌లోని చైతరథ గార్డెన్స్ రెడ్ క్రాస్ సహకారంతో బుధవారం మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్‌జోషి ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రక్తదాతలకు సర్టిఫికేట్స్, ఫ్రూట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ థలసీమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు అందుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఇందుకోసం యువత థలసీమియా వ్యాధిగ్రస్తుల కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని, అదే విధంగా శాంతి భద్రత పరిరక్షణతో పాటు, సేవా కార్యక్రమాల్లోనూ వరంగల్ కమిషనరేట్ పోలీసులుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ అశోక్ కుమార్, వరంగల్ ఏసీపీ గిరికుమార్, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్, మిల్స్‌కాలనీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్‌తోపాటు ఎస్సైలు పోలీస్ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తాగునీటి కష్టాలు తీరినట్లే

**- ఎంపీ మాలోతు కవిత**



మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 03, ప్రభాతవార్త: గత కొన్ని రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఎంపీ మాలోతు కవిత సందర్శించిన స్థలంలో విద్యార్థులు త్రాగునీటితో ఇబ్బందులు పడుతున్నారని తెలిసిన వెంటనే తన నిధులతో బోరు బావిని త్రవ్వించి బుధవారం త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వసతి గృహంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అంతేకాకుండా పాఠశాలల, వసతి గృహ గదులలో విద్యార్థులకు గాలి పంకలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎటువంటి సమస్య వచ్చినా తన వంతు బాధ్యతగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, అందుకు అనుగుణంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో రమాదేవి, మార్కెట్ మాజీ చైర్మన్ వరకాల శ్రీనివాస్ రెడ్డి, కోడూరి సోమ నర్సింహారెడ్డి (కెఎస్ఎన్ రెడ్డి), మాజీ ఎంపీటీసీలు ముత్యం వెంకన్న, బూర్ల ప్రభాకర్ గౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ పాషా, పల్లా రామచంద్రా రెడ్డి, దాసరి రావిష్, పొన్నాల యుగంధర్, ఎస్.కె. షకీల్, ఏటిడబ్ల్యూవో సత్యవతి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.